# ఉద్యోగుల శాలరీలపై తెలంగాణలో పొలిటికల్ వార్

హైదరాబాద్ : తెలంగాణలోని అధికార కాంగ్రెస్‌ను అనేక అంశాల్లో టార్గెట్ చేస్తున్న బీఆర్ఎస్... పలు విభాగాల్లోని ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఒకటో తేదీన రావాల్సిన జీతాలు.. 8వ తేదీ దాటినా ఇవ్వకపోవడం దుర్మార్గమని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎం సీటులో కూర్చున్న తర్వాత ఆ మాటలన్నీ మరిచిపోయారని విమర్శించారు. తెలంగాణలో ఆడపడుచులు ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగ పూట ఆశవర్కర్లకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం రాజకీయ భాష అదుపు తప్పిందని.. హైదరాబాద్ కళ తప్పిందని.. బ్రతుకు బండి పట్టాలు తప్పిందని ఆరోపించారు. అయితే తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ సహా ప్రతి అంశాన్ని బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కంటే తమ పాలన గొప్పగా ఉందన్నారు. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఉద్యోగులకు కూడా జీతాలు ఆలస్యంగా వస్తున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా మరికొందరు ఉద్యోగుల పరిస్థితి కూడా ఇలాగే ఉందని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

## చూడడానికి రెండు కళ్లు చాలట్లేదు.. కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకారం

హైదరాబాద్, : భగవంతుడిని భక్తితో ఆరాధిస్తాం.. శక్తీ కొద్ది పిండివంటలు, నైవేద్యాలు చేసి భగవంతుడు సంతృప్తిగా అరగించాడని విశ్వసించి వాటిని ప్రసాదంగా స్వీకరిస్తాము. దీంతో పాటు పండుగ సమయాల్లో చిత్రపటాలను పూలదండలతో అలంకరించి భక్త తో అరాదిస్తాం. ఇక ధనలక్ష్మి సకల సంపదలను ఇచ్చే కల్పవల్లిగా భక్తులు భావిస్తారు. ఆమె పద్మంపై కూర్చుని బంగారు నాణాలను పట్టుకున్న కలశంతో కనిపిస్తుంటుంది. ఆమె సంపాదకు చిహ్నంగా భావిస్తుంటారు. బంగారం , వెండి వస్తువులను కొనటం , వాటిని అమ్మవారికి అలంకరించటం సంపాదకు చిహ్నంగా భావిస్తుంటారు. ఇపుడు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నేడు రాష్ట్రవ్యాప్తంగా పలు ఆలయాలలో అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా పలుచోట్ల మహాలక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవార్లను కరెన్సీ నోట్లతో ఉత్సవ కమిటీలు అలంకరించారు. ముఖ్యంగా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో గంగానమ్మ అమ్మవారినీ రూ.2.20 కోట్లతో అలంకరించారు. అదేవిధంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని రూ. 75 లక్షలతో అలంకరించారు. దసరా ఉత్సవాలు సందర్భంగా పట్టణాలు గ్రామాలలో ఉన్న అమ్మవారి ఆలయాలలో ప్రతి ఏటా నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు రోజుకొక ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. అలంకరణలో భాగంగా అమ్మవారి విగ్రహాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు కరెన్సీ నోట్లతో అలంకరించడం పరిపాటిగా మారింది. అలా చేస్తే మహాలక్ష్మి అనుగ్రహం కలిగి ఏ లోటూ లేకుండా ధనం సమకూరుతుందని అర్చకులు చెబుతూ ఉంటారు. జంగారెడ్డిగూడెం గంగానమ్మ ఆలయంలో గత సంవత్సరం ఉత్సవాలలో సుమారు రెండు కోట్ల రూపాయలతో అలంకరించారు. ఈసారి మరో 20 లక్షలు అదనంగా చేర్చి రూ 2.20 కోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. అలంకరించిన నోట్లన్నీ కొత్త కరెన్సీ నోట్ల కట్టలే.. ముందుగా రూ. 100, రూ. 200, రూ. 500 కొత్త నోట్ల కట్టలను, కరెన్సీ నాణేలను సైతం అలంకరణ కోసం సిద్ధం చేశారు.. అలా సిద్ధం చేసిన నోట్ల కట్టలను ప్రత్యేక పాత్రలలో ఉంచారు. వాటిని ఉత్సవ కమిటీ సభ్యులు కొన్ని నోట్ల కట్టలను అమ్మవారికి అలంకరించి మరికొన్ని వాటిని అమ్మవారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటువంటి అవాంఛలను అమ్మవారికి అలంకరించి మరికొన్ని వాటిని అమ్మవారి మునీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు పశ్చిమ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కరెన్సీ అలంకరణ అనంతరం అమ్మవారిని దర్శించేందుకు భక్తులు బారులు తీరారు.

## 'జమ్మూకశ్మీర్‌లో కిడ్నాపైన ఆర్మీ జవాన్ మృతదేహం లభ్యం'.. ఇండియన్ ఆర్మీ వెల్లడి


న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని అనంత్ నాగ్ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఓ టెరిటోరియల్ ఆర్మీ జవాన్ కిడ్నాప్‌కు గురైన సంగతి తెలిసిందే. అయితే కిడ్నాపైన టెరిటోరియల్ ఆర్మీ జవాన్ మృతదేహం బుధవారం లభ్యమైంది. మృతదేహంపై తుపాకీ గాయాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కిడ్నాప్ అనంతరం ఉగ్రవాదులు ఆర్మీ జవాన్‌ను తీవ్ర చిత్రహింసలకు గురి చేసి, తుపాకులతో కాల్చి చంపినట్లు ఆర్మీ అధికారులు భావిస్తున్నారు. భద్రతా వర్గాల సమాచారం ప్రకారం.. అటవీ ప్రాంతంలో మిలిటెంట్ కదలికలను గుర్తించడానికి ఇద్దరు ఆర్మీ జవాన్లు నిఘా మిషన్‌కు పంపారు. అయితే, వీరిద్దరూ తీవ్రవాదుల బృందాన్ని ఎన్‌కౌంటర్ చేశారు. వీరిలో ఒకరు భుజంపై బుల్లెట్ గాయంతో బయటపడగా.. దురదృష్టవశాత్తు మరొక జవాన్‌ను ఉగ్రవాదులు అపహరించారు. మంగళవారం నుంచి సైనికుడు కనిపించకుండా పోవడంతో.. ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు భారీ సంఖ్యలో మోహరించి, గాలింపు చర్యలు చేపట్టాయి. ఉగ్రవాదులు ఆర్మీ జవాన్‌ను అపహరించిన కొన్ని గంటల వ్యవధిలోనే అత్యంత కిరాతకంగా హతమార్చారు. జవాన్ డెడ్ బాడీ దక్షిణ కా అనంత్‌నాగ్ జిల్లాలోని కోకెర్‌నాగ్‌లోని అటవీ ప్రాంతంలో శ్మీర్‌లోనిలభ్యమైనట్లు ఇండియన్ ఆర్మీ వెల్లడించింది. మృతి చెందిన జవాన్‌ను అనంత్‌నాగ్‌లోని ముక్దంపోరా నౌగామ్‌కు చెందిన హిలాల్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. అధికారులు హిలాల్ అహ్మద్ భట్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భట్ మృతదేహాన్ని వైద్య లాంఛనాల కోసం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

## వణుకుతున్న అమెరికా.. హరికెన్ మిల్టన్‌తో పొంచివున్న ముప్పు..!

మొదటి పేజి తరువాయి

ఫ్లోరిడా వైపు మిల్టన్ వెళ్తుంది. గంటలకు 275 కిలోమీటర్ల వేగంతో గాలులు బీభత్సంగా వీస్తున్నాయి. టంపా బే తీరాన్ని వాతావరణ శాఖ అలర్ట్ చేశారు. కేటగిరి-5 హరికెన్‌గా వాతావరణ శాఖ గుర్తించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ప్రభుత్వం సూచించింది. తుఫాను దృష్ట్యా ఫ్లోరిడాలోని అధికారులు తీర ప్రాంతాలను ఖాళీ చేయమని ఆదేశించింది. 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. హెలెన్ హరికేన్ విధ్వంసం సృష్టించిన రెండు వారాల తర్వాత భారీ తుఫాను వచ్చింది. హరికేన్ మిల్టన్ బుధవారం తీరాన్ని తాకవచ్చునని అధికారులు వెల్లడించారు. పశ్చిమ-మధ్య ఫ్లోరిడాను తాకిన అత్యంత విధ్వంసకర హరికేన్‌లలో మిల్టన్ ఒకటి అని యుఎస్ నేషనల్ హరికేన్ సెంటర్ తెలిపింది. టంపా బేకు ఉత్తరం, దక్షిణ తీరప్రాంతం వెంబడి 10 నుండి 15 అడుగుల ఎత్తులో అలలు ఎగసిపడే అవకాశం ఉందని సూచించారు. 127 నుండి 254 మిమీ లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అమెరికన్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో వరద ముప్పు కూడా పొంచి ఉంది. దాదాపు 900 దేశీయ, అంతర్జాతీయ విమానాలు ఆలస్యం కానున్నాయి. దాదాపు 700 విమానాలు రద్దయ్యాయి. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తన అక్టోబర్ 10-15 జర్మనీ, అంగోలా పర్యటనను వాయిదా వేసినట్లు వైట్ హౌస్ మంగళవారం తెలిపింది.

## 14 నుంచి గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు: పవన్



అమరావతి : గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా మొదలుపెట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించి పనులు మొదలుపెట్టాలని కలెక్టర్లు, అధికారులకు సూచించారు. ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో విప్లవాత్మక రీతిలో నిర్వహించిన గ్రామ సభల్లో ఆమోదించిన పనులను పల్లె పండుగ సందర్భంగా ప్రారంభించాలని ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి ఆయన కలెక్టర్లు, జిల్లా అధికారులు, జిల్లా పరిషత్ అధికారులు, ముఖ్య కార్య నిర్వహణ అధికారులు, డీపీవోలు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ, ఇతర జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వారం రోజులపాటు 'పల్లె పండుగ' నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామసభల్లో తీసుకున్న అర్జీల పరిష్కారానికి, తీర్మానాలు అమలు చేసేందుకు, దాదాపు 4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులను మొదలుపెట్టేందుకు ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ ఆదేశించారు. ముఖ్యంగా 3 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు లాంటి పనులు చేపట్టాలన్నారు. వారోత్సవాల్లో ప్రారంభించిన పనులతో పాటు ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు సంక్రాంతిలోగా పూర్తి చేసి మళ్లీ సంబరాలు చేసుకోవాలని సూచించారు. పనుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ పల్లె పండుగ కార్యక్రమాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని పవన్ పేర్కొన్నారు.

# సాకారం కానున్న విశాఖ రైల్వే జోన్ కల.. రైల్వే జోన్ శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు..

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామన్నారు. ఇక పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరామన్న సీఎం చంద్రబాబు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ పై ప్రధానికి వివరించినట్లు వెల్లడించారు. ఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలిసిన అనంతరం మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు వివరాలు వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు కోసం గతంలోనే కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. అయితే కార్యాలయం ఏర్పాటు కోసం స్థలం విషయంలో జాప్యం జరుగుతూ వస్తోంది. రైల్వే జోన్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వంలో కేటాయించిన భూముల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. దీంతో కేంద్ర ప్రభుత్వం అడిగిన 52 ఎకరాల భూమిని సమకూర్చడంలో ఆలస్యమైంది. దీంతో రైల్వేజోన్ కార్యాలయం ఏర్పాటులో జాప్యం జరుగుతూ వస్తోంది. తాజాగా ఈ అడ్డంకులను తొలగిస్తూ రైల్వేశాఖ కోరిన భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడంతో జోన్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రైల్వే జోన్ కేంద్ర కార్యాలయ నిర్మాణం కోసం అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు వేగంగా తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ నెలలో విశాఖ రైల్వే జోన్ కు శంకుస్థాపన చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ లోనే వాల్తేరు రైల్వే డివిజన్ ఉంటుందని, జటిలమైన సమస్యను పరిష్కరించామన్నారు. హౌరా నుండి చెన్నై రెండు రైల్వే లేన్లను 4 లేన్లుగా మార్చుతున్నారని తెలిపారు. దీంతో గూడ్స్, రైళ్ల రాకపోకలు పెరుగుతాయి. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ప్రతి పట్టణం అనుసంధానం అవుతుంది. తద్వారా ఏకకాలంలో ఎకనమిక్, పోర్టు డెవలెప్మెంట్ తో పాటు పెరగనున్న ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే, విజయవాడ నుంచి అమరావతి లైన్ కు కేంద్రం అంగీకరించిందని, మచిలీపట్నం నుంచి రేపల్లె రైల్వే లైనుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. అలాగే బుల్లెట్ ట్రైన్ ద్వారా అమరావతి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు పట్టణాల అనుసంధానం చేయాలని కోరామన్న చంద్రబాబు, దేశం లోని కీలకమైన ఎకనమిక్ హబ్ ల గుండా బులెట్ ట్రైన్ ప్రయాణం జరుగుతుందన్నారు. బులెట్ ట్రైన్ అనుసంధానంతో పాటు ఎకానమీ ఆక్టివిటీస్ పెరుగుతాయన్నారు. 2026 నుండి బులెట్ ట్రైన్ పనులు ప్రారంభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని ప్రతీ రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ పూర్తి చేయాలని కోరామన్నారు. ఇక నడికుడి టూ శ్రీకాళహస్తి, కోటపల్లి టూ నర్సాపూర్, కడప టూ బెంగళూరు లైన్ల కోసం మ్యాచింగ్ గ్రాంట్ అడుగుతున్నారని తెలిపారు. ఇప్పటికే రూ.75 వేల కోట్ల రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ %డ% ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఏపీలో పెట్టేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీంతో సెమీ కండక్టర్స్ ఇండస్ట్రీకి డిమాండ్ పెరుగుతుంది. దీనిపై పైనా వర్కవుట్ చేయాలి. లాభనష్టాలు బేరీజు వేసుకుని ముందు కెళ్తామన్నారు. ఫ్యాబ్రికేషన్ ఇండస్ట్రీకి ఏపీని కేరాఫ్ అడ్రెస్ గా నిలిపి, తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన మెరుగుపరుస్తామన్నారు. డేటా సెంటర్ భవిష్యత్తులో మంచి ఫ్యూచర్ ఉంటుందని ఏపీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పలు ప్రతిపాదనలు పంపామన్నారు. ఇందుకోసం ఏపీ సర్కార్ ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తామన్నారు. ఏఐని సమగ్రంగా వినియోగించి సత్వర పాలనలో సత్వర ఫలితాలు సాధిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలో ఈనెల 22, 23 తేదీల్లో డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు ఏపీ సీఎం తెలిపారు. గతంలో ఐటీని ప్రోత్సహించించిన విధంగా నేడు కృత్రిమ మేధను ప్రోత్సహిస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల విస్తరణ అభివృద్ధికి కేంద్ర పూర్తి సాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా విజయవాడ వెస్టర్న్ బైపాస్ పూర్తవ్వగానే ఈస్టర్న్ బైపాస్ ప్రారంభం అవుతుందని నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారన్నారు. అలాగే రాష్ట్రంలోని స్టేట్ హైవేలు పూర్తి చేయాలని గడ్కరీని కోరామన్నారు. రహదారులకు సంబంధించి ఇప్పటికే రూ.50 వేల కోట్ల విలువైన పనులు నడుస్తున్నాయని తెలిపారు. రెండేళ్లలో యుద్ధ ప్రాతిపదికన హైవేలు పూర్తి చేయాలని కోరామన్నారు. కుప్పం-హొసూరు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ రోడ్, మూలపేట నుండి వైజాగ్ గ్రీన్ ఫీల్డ్ రహదారి ఏర్పాటుతో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు, విశాఖ బీచ్ కు ఈ రోడ్ ను అనుసంధానం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. అలాగే, విజయవాడ నుండి హైదరాబాద్ కు ఎక్స్ ప్రెస్ హైవే ఏర్పాటును కేంద్రం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అమరావతి 183 కి.మీ ఔటర్ రింగ్ రోడ్ పైనా కేంద్రం తో చర్చించినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఏపీ జీఎస్టీ వదులుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలాలు ఇవ్వడానికి సిద్ధమని తెలిపాం. 2.5 సంవత్సరాల్లో పూర్తి చేయాలని కోరామన్నారు. గత ప్రభుత్వం అనంతపురం, అమరావతి హైవేను అమరావతి కడపకు మార్చింది. కొత్తవలసలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే సాలూరుకు మార్చారు. సముద్ర తీరం వెంట 22 వేల ఎకరాలు సాల్ట్ ల్యాండ్ ఉంది. దాన్ని కూడా అప్పగిస్తే ఇండస్ట్రియల్ కు ఉపయోగించుకోవచ్చని కోరామని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో చేయదు. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కుల పనులు కూడా ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు. లెథర్ పాలసీ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తామన్నారు. పీఎం ఉజ్వల కింద ఏపీకి ఇవ్వాల్సిన 65 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని కోరామన్నారు. దీపం పథకం కింద కేటాయించాలని కేంద్ర మంత్రి హర్ దీప్ సింగ్‌ను కోరామన్నారు. బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుపైనా అధ్యయనం జరుగుతోందన్న చంద్రబాబు, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపాడులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు. ఎన్.హెచ్.పీ.సీ రూ.1 లక్ష కోట్ల పెట్టుబడితో ఏపీ జెన్ కో గ్రీన్ హైడ్రోజన్ కోసం ముందుకెళ్తున్నామన్నారు. వచ్చే నెలలో ఈ ప్రాజెక్టుకు విశాఖలో ఫౌండేషన్ వేస్తామన్నారు. అలాగే, విశాఖ ఉక్కుపై కుమారస్వామితో చర్చించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రత్యామ్నాయ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నామన్నారు. రూ. 15 వందల కోట్లు ఇప్పటిదాకా నిధులు కేటాయించారు. ఇబ్బందులను అధిగమించుకుని ముందుకు వెళ్లాలని చూస్తున్నామని సీఎం తెలిపారు. విశాఖ ఉక్కు తెలుగు ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం అన్న చంద్రబాబు. కొంత యాజమాన్య నిర్ణాయాల కారణంగా విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో పడిందన్నారు. సెయిల్ లో విలీనం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తాత్కాలిక నిధులతో సమస్య పరిష్కారం కాదు. ప్రైవేటైజేషన్ కాకుండా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను సరిగా వినియోగించలేదన్న ఏపీ సీఎం, కుళాయి ద్వారా నీళ్లందించే అవకాశాన్ని ఉపయోగించలేదన్నారు. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి గత ప్రభుత్వం ఇష్టారీతిన అప్పులు చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. రూ. 10 లక్షల కోట్లకు పైగా అప్పుల భారాన్ని గత ప్రభుత్వం చేసిందన్నారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం కోసమే కేంద్రంతో పదేపదే మాట్లాడతున్నామని, ఏపీలో జాతీయ రహదారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. చిన్నపాటి భూ సమస్యలు కూడా పరిష్కరించలేదన్నారు. రైల్వే లైన్ల గురించి, అండర్ పాస్ లు, స్టేషన్ల ఆధునీకరణ గురించి పట్టించుకోలేదు. కనీసం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం..

## నిరుద్యోగులకు అలర్ట్.. త్వరలో విద్యుత్ శాఖలో భారీగా ఉద్యోగాలకు నోటిఫికేషన్: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, : తెలంగాణ విద్యుత్ శాఖలో త్వరలోనే భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు ఉద్యోగ ప్రకటన ఇవ్వనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేస్తామని అన్నారు. తాజాగా ఆయన ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..త్వరలోనే విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు. పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలు 1912 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇటీవల వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇక విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తామని, దసరా కంటే ముందుగానే పెండింగ్ బకాయిలు విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

ఏపీ నిరుద్యోగులకు అలర్ట్.. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మేనేజీరియల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులన్నింటినీ ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మొత్తం పోస్టుల్లో.. మేనేజర్ (మైనింగ్) పోస్టులు 6, మేనేజర్ (ఐటీ) పోస్టులు 1, మేనేజర్ (లీగల్) పోస్టులు 1 చొప్పున ఖాళీలు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు అక్టోబరు 21, 2024వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులు బెరైటీస్ ప్రాజెక్ట్ (మంగంపేట), ఏపీడీఎంసీఎల్ ప్రధాన కార్యాలయం (విజయవాడ)లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఏపీడీఎంసీఎల్ అధికారిక వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవచ్చు.

## తెలంగాణలో టీడీపీకి జవసత్వాలు.. వారి చేరిక వెనుక అంత పెద్ద ప్లాన్ ఉందా..?

మొదటి పేజి తరువాయి

దాంతో ఉద్యమ సమయంలో ఆ పార్టీపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. రాజకీయాలు ఒక్కో సారి ఆసక్తికరంగా మారుతుంటాయి. కొన్ని సందర్భాల్లో ఔట్ డేటెడ్ అనుకున్న లీడర్లు అధికారం చేపట్టిన సందర్భాలు ఉంటాయి. మరికొన్ని సందర్భాల్లో ఇక ఆ పార్టీ పని అయిపోయినట్లే అన్న మాటల నుంచి పుంజుకున్న దాఖలాలు కనిపిస్తుంటాయి. ఇక.. అధికారంలో లేనన్ని రోజులు పార్టీలోని లీడర్లను కోల్పోయి భిన్న పరిస్థితులను ఎదుర్కొంటున్న పార్టీ కూడా.. ఎన్నికల వచ్చేసరికి సత్తా చాటి అధికారం చేపట్టడం చూస్తుంటాం. సరిగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి కూడా ఇదే అని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ విడిపోవడానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అస్సలు ఒప్పుకోలేదు. ఆ సమయంలో ఆయన రెండు కళ్ల సిద్ధాంతాన్ని పాటించారు. రెండు ప్రాంతాలు తమకు రెండు కళ్లు అంటూ ప్రకటనలు చేస్తూ వచ్చారు. అంతేకాకుండా.. తెలంగాణ ఉద్యమానికి మద్దతు కూడా తెలపలేదు. దాంతో ఉద్యమ సమయంలో ఆ పార్టీపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. ఆ పార్టీని తెలంగాణలో బ్యాన్ చేయాలన్న డిమాండ్ వినిపించింది. ఇక.. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. దాంతో కొత్త రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆనవాళ్లు లేకుండా పోయాయి. అందులోని నేతలంతా ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. దాంతో ఆ పార్టీకి చివరకు రాష్ట్ర అధ్యక్షుడు కూడా లేని పరిస్థితి వచ్చింది. ఇక రాష్ట్రంలో పార్టీ పరిస్థితి అయిపోయినట్లే అన్న అభిప్రాయం అంతటా వినిపించింది. ఈ పదేళ్ల పాటు కూడా తెలుగుదేశం పార్టీ పేరు తెలంగాణలో వినిపించలేదు. ఇక ఇటీవల మరోసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. దాంతో చంద్రబాబు చూపు ఇప్పుడు తెలంగాణపై పడింది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయాలని ఆయన అనుకుంటున్నారు. అందుకే.. వారానికి ఒకసారి హైదరాబాద్ వస్తున్నారు. తెలంగాణ నేతలతో భేటీ అవుతున్నారు. దాంతో కలిసొచ్చే అవకాశాల కోసం చంద్రబాబు ఎదురుచూస్తుండగా.. హైడ్రా అంశం ద్వారా ఆ చాన్స్ వచ్చింది. పార్టీకి ఎలా అయినా తెలంగాణలో పూర్వవైభవం తీసుకురావాలని చంద్రబాబు అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చారు. హైదరాబాద్, చుట్టుపక్కల పరిధిలోని చెరువులు, కుంటలను కబ్జాచేసి నిర్మించిన వాటిని కూల్చివేసేందుకే ప్రధానంగా ఈ హైడ్రాను తీసుకొచ్చారు. హైదరాబాద్ నగరాన్ని వరదల బారి నుంచి కాపాడేందుకు ఆయన సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. దాంతో నగరంలో అప్పటి నుంచి హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేస్తూనే ఉంది. పేద, ధనిక అన్న తేడా లేకుండా అక్రమం అని తెలిసిన నిర్ధారణ అయిన ప్రతీ కట్టడాన్ని నేలమట్టం చేస్తూ వస్తున్నారు. అటు ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నప్పటికీ.. రేవంత్ రెడ్డి మాత్రం ఎక్కడా తగ్గకుండా ముందుకు సాగుతున్నారు. దాంతో గత ప్రభుత్వంలో కొన్ని అక్రమాలకు పాల్పడిన వారంతా తమ అక్రమాల నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరాలని అనుకున్నారు. తమ ఆస్తులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ గూటికి చేరాలని చర్చలు జరిపారు. కానీ.. కాంగ్రెస్ పార్టీ పెద్దలు వారికి ఏమాత్రం చాన్స్ ఇవ్వలేదు. పార్టీలో చేర్చుకునేందుకు అంగీకరించలేదు. దాంతో వారంతా ప్రత్యామ్నాయం వేటలో పడ్డారు. ఈ క్రమంలో ఏపీలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీలో చేరడమే ప్రత్యామ్నాయం అని భావిస్తున్నారు. ఇక.. ఒక్కో బీఆర్ఎస్ నేత చంద్రబాబుతో భేటీ అవుతున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు చంద్రబాబు కూడా అంగీకరిస్తుండడంతో పార్టీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరి.. తమ ఆస్తులను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రితో లాబీయింగ్ నడిపించ వచ్చని ఆరాటపడుతున్నారు. చంద్రబాబుతో రేవంత్‌కు చెప్పిస్తే తమ వ్యాపార సామ్రాజ్యానికి ఎటువంటి ధోకా ఉండబోదని వీరి ఆలోచన. ఇప్పుడున్న పరిస్థితుల్లో టీడీపీలో చేరితే ముందుముందు పార్టీ పరంగానూ ప్రాధాన్యం ఉంటుందని భావిస్తున్నారు. ఒకవేళ రాష్ట్రంలో పార్టీ పుంచుకుంటే.. ముందు నుంచి పార్టీలో ఉన్న సీనియర్లకే ప్రాధాన్యం ఉంటుదన్న తీరులో ఆలోచిస్తున్నారట. అందుకే.. ఇప్పుడే చేరితే పార్టీలో ప్రాధాన్యతతోపాటు తమ ఆస్తులకూ రక్షణ దొరుకుతుందన్న ఉద్దేశం వారిలో కనిపిస్తోంది. మరోవైపు.. చంద్రబాబును ఆశ్రయిస్తున్న వారంతా కూడా బిగ్ షాట్స్ కావడంతో వారితో పార్టీ తొరగా పుంజుకునే అవకాశాలు కూడా ఉంటాయని అధినేత ఆలోచనతో ఉన్నారని టాక్ నడుస్తోంది. మొత్తానికి నిన్నామొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న టీడీపీ పార్టీకి రానురాను జవసత్వాలు వచ్చే అవకాశాలు లేకపోలేదని పలువురు రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## చైనా బ్యాంకుల నుంచి మూసీకి నిధులు.. చక్రం తిప్పిన చంద్రబాబు స్నేహితుడు!

మొదటి పేజి తరువాయి

ముప్పుగా మారిన ఈ రెండు దేశాలతో సీఎం రేవంత్ సర్కారు తీసుకొచ్చిన 'మూసీ రివర్ ఫ్రంట్' ప్రాజెక్టు ముడిపడి ఉండటం సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది. పాకిస్థాన్‌లో పలు కుంభకోణాలకు పాల్పడిన మెయిన్‌హార్ట్ కంపెనీకి 'మూసీ రివర్ ఫ్రంట్' అభివృద్ధి పనులను కట్టబెట్టగా, ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధుల్లో మెజార్టీ డబ్బులను చైనా కేంద్రంగా పనిచేస్తున్న న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు సమకూర్చనున్నట్టు తేలడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

సీఎం విజ్ఞప్తితో సమ్మతి :- న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్డీబీ) డైరెక్టర్ జనరల్ పాండ్యన్‌ను సీఎం రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరి 1న రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మూసీ పునరుద్ధరణ పనుల్ని చేపట్టబోతున్నామని, మూసీ పరీవాహక ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని బ్యాంకు ద్వారా అందించాలని పాండ్యన్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పాండ్యన్.. మూసీ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని హామీనిచ్చారు. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశమున్నట్టు సంబంధితవర్గాలు తెలిపాయి. అలా చైనా కేంద్రంగా కార్యకలాపాలు జరుపుతున్న ఓ బ్యాంకు మూసీ రివర్ ఫ్రంట్‌లో భాగమౌతున్నట్టు అర్థమవుతున్నది.

ఎవరీ పాండ్యన్?? :- ఏపీ సీఎం చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్ తమిళనాడుకు చెందినవారు. అంతేకాదు, ఆయన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ పాండ్యన్‌కు మంచి మిత్రుడిగా చెప్తారు. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆర్థిక వనరులు సమకూర్చడంలో ఈశ్వరన్ కీలక పాత్ర పోషించినట్టు సమాచారం. అంతేకాదు.. ఏపీ రాజధాని అమరావతి నగరాభివృద్ధికి కూడా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు అండదండలు అందించనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. దీన్ని ధ్రువపరుస్తూ.. గత జూలై 26న ఏపీ సీఎం చంద్రబాబు పాండ్యన్‌తో సమావేశమవ్వడం, అనంతరం అమరావతి అభివృద్ధి గురించి మాట్లాడటం గమనార్హం.

బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసినా.. :- బ్రిక్స్ కూటమి దేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలో ప్రభుత్వాలు లేదా ప్రైవేటు కంపెనీలు చేపట్టే పలు ప్రాజెక్టులకు ఆర్థిక సాయాన్ని సమకూర్చే లక్ష్యంతో 2014లో బ్రిక్స్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఏర్పడింది. అయి తే, కూటమిలోని దేశాలపై ఆధిపత్యం సాధించే ఉద్దేశంతో బ్యాంకు ప్రధాన కార్యాలయం తమ దేశంలోనే ఏర్పాటు చేయాలని, అలా అయితేనే బ్యాంకు ఏర్పాటుకు, ఆర్థిక సహకారానికి సాయమందిస్తామని చైనా మెలిక పెట్టింది. దీంతో సభ్య దేశాలు సరేనన్నాయి. అలా షాంఘైలో ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేశా రు. అనంతరం బ్రిక్స్ డెవలప్‌మెంట్ బ్యాంకు పేరును న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకుగా మారుస్తున్నట్టు చైనా ప్రకటించింది. ఇక, బ్యాంకులో బ్రిక్స్ కూటమిలోని ఒక్కో దేశం షేర్ వాటా 18.45 శాతానికి పరిమితంకాగా.. చైనా వాటా 26.2 శాతంగా ఉన్నది. దీనికోసం బంగ్లాదేశ్, అల్జీరియా, ఈజిప్ట్, యూఏఈ, ఉరుగ్వే తదితర దేశాలను బ్యాంకులో పరోక్ష భాగస్వాములుగా చైనా చేర్చింది. అలా న్యూ డెవలప్‌మెంట్ బ్యాం కుపై చైనా తన ఆధిపత్యాన్ని పెంచుకొన్నది.

## ఏపీలో మద్యం దుకాణాల దరఖాస్తు గడువు పెంపు

అమరావతి : కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన ఏపీలోని కూటమి ప్రభుత్వం కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. మద్యం షాపులు దక్కించుకోవాలనుకునే ఆశావహులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దరఖాస్తు గడువును పొడిగించింది. ఈ మేరకు ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. టెండర్ల షెడ్యూల్ గడువు పెంచాలని కొరుతూ వివిధ జిల్లాల్లో ఉన్న దరఖాస్తుదారుల నుంచి పెద్ద ఎత్తున్న అభ్యర్థనలు రావడంతో ఎక్సైజ్ అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సర్కార్ షెడ్యూల్‌ను మార్చింది. 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించి, 14న మద్యం షాపులకు లాటరీ విధానంలో డ్రా తీసి, 16 నుంచి దుకాణాలను కేటాయిస్తామని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 3,396 మద్యం దుకాణాలకు గాను మంగళవారం రాత్రి వరకు 41,348 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 826.96 కోట్ల ఆదాయం వచ్చినట్టు సమాచారం. ఒక్కో దరఖాస్తుకు నాన్-రిఫండబుల్ కింద రూ. 2 లక్షలు చెల్లించాలన్న విషయం తెలిసిందే.

## ఏపీలో అర్హులైన పేదలకు త్వరలో కొత్త రేషన్ కార్డులు

మరావతి : రేషన్ కార్డు లేని అర్హులైన పేదలకు త్వరలోనే వాటిని మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్‌కార్డుల్లో పేరు మార్పు చేర్పులకు కూడా అవకాశం ఇవ్వనుంది. కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, చేర్పు, కుటుంబాల విభజన, అడ్రస్ మార్పు, కార్డులను ప్రభుత్వానికి సరెండర్ చేయడం వంటి వాటిపైనా నిర్ణయం తీసుకోనున్నారు. రేషన్‌కార్డులు పొందాలంటే గ్రామీణ ప్రాంతాల్లో రూ. 10 వేలు, పట్టణ ప్రాంతాల్లో నెలవారీ ఆదాయం రూ. 12 వేలు మించకుండా ఉండాలని గత ప్రభుత్వం నిబంధనలు విధించింది. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రేషన్‌కార్డు కోల్పోయారు. ప్రభుత్వ పథకాలకు తామంతా దూరమయ్యామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయ పరిమితిని పెంచి తమకు కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయంలోనూ ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో దానిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీపైనా నిర్ణయం తీసుకోనుంది. ఖాళీగా ఉన్న ఆరువేల రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేయడంతోపాటు కొత్తగా 4 వేలకు పైగా దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు.

## హర్యానాలో బీజేపీ గెలుపుపై స్పందించిన రాహుల్ గాంధీ

ఢిల్లీ హర్యానాలో బీజేపీ విజయం సాధించడంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యాయి. హర్యానాలో ఊహించని ఫలితాలు వచ్చాయని... ఈ ఫలితాలపై విశ్లేషణ చేపట్టినట్లు చెప్పారు. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆ ఫిర్యాదులను విశ్లేషించి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. హర్యానాలో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం, నిజం కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రజాగళాన్ని వినిపిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

## మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న యూసుబ్ అనే వ్యక్తి అరెస్ట్, రిమాండ్ కి తరలింపు..!!

### వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : మీడియాలో రిపోర్ట్స్ గా పెట్టిస్తానట్టు అధిక మొత్తంలో డబ్బులు వసూలు...!! అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. వేములవాడ పట్టణం రుద్రవరం గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన ఎండి యూసుబ్ , తండ్రి ఇస్మాయిల్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా పనిచేస్తున్నానని, మల్యాల గ్రామనికి చెందిన రొండి చంద్రయ్య అను వ్యక్తికి, అదే రంగంలో పనిచేస్తున్న చొక్కాల వనజ, పీసరి శ్రీనివాసుల ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా చేర్పించి,అక్రిడేషన్ కార్డులు ఇప్పించి తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందవచ్చని మరియు డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని ఆశ చూపి, అతని నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేసినారు. ఇదే విధంగా రామన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల ఆది మల్లయ్య కు కూడా అసైన్డ్ భూమి ఇస్తానని డబ్బులు వసూలు చేసినారు.ఇట్టి ఫిర్యాదు పై చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు కాగా గతంలో చొక్కాల వనజ మరియు కీసర శ్రీనివాస్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించనైనది. అప్పటి నుండి తప్పించుకుని తిరుగుతున్న ఎండి యూసుబ్ ను అదుపులోకి తీసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

## గౌడన్నలకు కాటమయ్య రక్షణ కవచం అందజేసిన ఎమ్మెల్యే



చొప్పదండి,(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచముల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై గీతా కార్మికులకు రక్షక కవచాలను అందచేశారు.కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..భారతీయ జీవన విధానంలో కుల వ్యవస్థకు ప్రాముఖ్యత ఎంతో ఉందని, అన్ని కులవృత్తుల్లోకెల్లా అత్యంత ప్రమాదకరమైన వృత్తి గౌడ కులస్తులదే అన్నారు. వాతావరణం అనుకూలించిన లేకున్నా కుటుంబ పోషణ కోసం ఇంటి నుంచి బయల్దేరి మళ్ళీ తిరిగి వచ్చేవరకు భార్యా పిల్లలు భయంభయంతో ఎదురుచూసే వృత్తిని ఎంచుకున్న మీ అందరి ధైర్యాన్ని మెచ్చుకోక తప్పదన్నారు. ఇంతటి భయంకర పరిస్థితుల్లో ఉన్న గౌడ కులస్తులను, వారి వృత్తిని కాపాడే ప్రయత్నంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలతో కాటమయ్య రక్షక కవచాలను రూపొందించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదట గౌడ కులస్తుల సంక్షేమమే ధ్యేయంగా ఈ ఆలోచన చేయడం నిజంగా శుభపరిణామమన్నారు. మొదటి విడతగా వచ్చిన వారికి అర్హులకు అందిస్తున్నామని తర్వాత అందరికీ అందేలా చర్యలు చేపడతామన్నారు. రానివారు ఎవరూ అధైర్య పడాల్సిన పని లేదని చొప్పదండి నియోజకవర్గంలో ఈ వృత్తికి అంకితమైన ప్రతీ ఒక్కరికీ రక్షక కవచం అందించే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి పూర్ణ, ఎక్సైజ్ సిఐ అశోక్, తహసీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, బొడిగె నందయ్య, పంతంగి ప్రభాకర్, బొడిగె హన్మంతు, రంగు వెంకటేశం, పంతంగి పర్శరాం, అడ్డగుంట శంకరయ్య, పొన్నం లచ్చయ్య, బుర్ర మల్లేశం, బోడిగే రవి, బుర్ర మల్లిఖార్జున్, బత్తిని నగేష్, బొడిగె ఎల్లయ్య, పెరుమాండ్ల వెంకట్రాములు, పంజలా గంగయ్య, పెరుమాండ్ల రవి పాల్గొన్నారు.

## 4వ వార్డులో హైమాస్ట్ లైట్ల ప్రారంభం



చొప్పదండి,(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు పరిధిలో ప్రజల సౌకర్యార్థం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను వార్డు ప్రజాలందరితో కలిసి ప్రారంభించడం జరిగిందని అన్నారు.కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సహకారం తో ఈ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో పట్టంలో కేంద్రమంత్రి ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, నాయకులు గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, తాడూరి శివ, చల్ల అనుష్, జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, జాగిరి సాయి గణేష్ వార్డు ప్రజలు మెరుగు ఓదేలు, గుర్రం ఆనంద రెడ్డి, ఎన్న మునిందర్, ఇప్పనపెల్లి రాజేశం, బద్దం రాంరెడ్డి, అరుకాల లక్ష్మీనారాయణ, మామిడాల రమేష్, కోమాకుల శంకరయ్య, దూస స్వామి, అనుపురం లింగయ్య, దండె రాజయ్య, ఆడిగొప్పుల రాము, తుమ్మ సంపత్, బుచ్చయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న హెూం గార్డ్ కి సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు....



రామగుండం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : పోలీస్ శాఖలో గత 24సం,, లుగా హెూం గార్డ్ గా ఎం.డి మన్సుర్ అహ్మద్ హెూం గార్డ్ నంబర్ .270, మంచిర్యాల సబ్ యూనిట్ నందు విధులు నిర్వహించడం జరిగింది. ఇట్టి హెూంగార్డ్ గురువారం పదవి విరమణ పొందుతున్న సందర్బంగా, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ కమీషనర్ కార్యాలయంలో పూలమాల వేసి, శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మంచిర్యాల జోన్ హెూంగార్డ్స్ ఇంచార్జ్ ఏఆర్ ఎస్ఐ బీరమ్ సింగ్, పెద్దపల్లి జోన్ హెూంగార్డ్స్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్ ఉన్నారు.

## క్రీడాకారులు అన్ని రంగాల్లో ముందుండాలి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లె (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : కొత్తగూడెం భద్రాద్రి జిల్లా తెలంగాణ రాష్ట్ర అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మండలం రాచురపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించడం జరిగింది... చిర్రి బాలరాజు ఆదివాసీ జెండాను ఎగరవేసి, జ్యోతిప్రజ్వాలాన చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు... ఇటువంటి అవకాశాల్ని క్రీడాకారులు వినియోగించుకొని జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వెళ్లాలని క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగింది...వ్యక్తి గతంగా ఇటువంటి క్రీడా కార్యక్రమల్ని ఎప్పుడు ప్రోత్సాహిస్తానని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

### కృష్ణవేణి చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాజన్న



ఆత్మకూరు వనపర్తి జిల్లా (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు.గురువారం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నందు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆత్మకూర్ జోన్ జనరల్ బాడీ సమావేశం జోన్ అధ్యక్షులు, బి రాజు కార్యదర్శి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది, ఆత్మకూర్ జోన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య వక్తగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న హాజరయ్యారు, వరికి 8 నెలలు రెండు పంటలకు 5600 రూలు వస్తున్నాయి. చెరుకు పంట 12 నెలలు పండిస్తే టన్నుకు 3340 రూలు ఇస్తే స్వామినాథన్ సిఫారసు మేరకు పెట్టుబడికి కి 50% కలిపి గిట్టుబాటు ధర ప్రకారం 5,600 రూలు ఇవ్వాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వము టన్నుకు 150 రూపాయలు పెంచిన పరిశ్రమకు తగినంత మెచ్యూరిటీ చెరుకు రోజుకు 3500 నుండి 4 వేల టన్నులు గానుగ ఆడాల్సిన కృష్ణవేణి పరిశ్రమ రోజు 1500 నుంచి 2000 టన్నుల వరకు గానుగ ఆడటం వలన రికవరీ శాతం తగ్గటం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని ఆరోపించారు. కృష్ణవేణి పరిశ్రమ కింద చెరుకు రైతులు చెరుకు పంటలో లాభాలు రానందున కోతల కూలీలు కంట్రోల్ చేయనందున చాలామంది రైతులు వరి పంటలో లాభాలు వస్తున్నాయని అదీకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వము క్వింటాలుకు 500 రు బోనస్ ప్రకటించారు ఆత్మకూరు జోన్ జనరల్ బాడీ సమావేశంలో చెరుకు రైతులు ధర పెంచితేనే చెరుకు పంట గిట్టుబాటు అవుతుంది నష్టంతో చెరుకు పంటను పండించలేక పోతున్నాము అన్నారు. చెరుకు రైతుల సమస్యలైన 1)గిట్టుబాటు ధర రికవరీతో సంబంధం లేకుండా, టన్ను చెరుకుకు కటింగ్ ట్రాన్స్పోర్ట్ అన్ని పోను ?3,500 రూలుఇవ్వాలి 2)కటింగ్ సంబంధించి రైతుల్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి సీరియల్ గా కోతలు కోయించాలి కృష్ణవేణియాజమాన్యం అధికారులు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం తో చర్చల్లో నిర్ణయించిన ధరలకే కోతలు కోయించాలి, 3)చెరుకు పంటను నష్టపరుస్తున్నవేరు పురుగును పూర్తిగా నివారించాలి, 4)అధిక టన్నెజీ వచ్చేవిత్తనం (ఎకరంలో 50 60 70 80) టన్నులు వచ్చే విత్తనం రైతులకు ఇచ్చి టన్నెజీ పెంచాలి, 5)రైతులకు ఇవ్వాల్సిన విత్తన బిల్లులు,(6 నెలలు) పెండింగ్ బిల్లులు, లీజ్ లోన్లు డ్రిప్పు లోన్లు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి,, ఆలస్యమైన రైతులకు 16%వడ్డీతో ఇవ్వాలి 6) పరిశ్రమకు చెరుకు పంపిన 14 రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలి ఆలస్యమైనచో 16% వడ్డీతో ఇవ్వాలి 7) చెరుకు రవాణాకు సంబంధించి గ్రామాల్లో రోడ్లు కొత్తకోట బైపాస్ రోడ్డు ముమ్మాళ్ళపల్లి నుండి పరిశ్రమ వరకు సి డి సి నిధులనుండి రోడ్ల మరమ్మతులు చేయించాలని పై సమస్యలు పరిష్కరించి పరిశ్రమ ఒకసారి సరిపడు చెరుకు పంట అభివృద్ధికి కృష్ణవేణి యాజమాన్యం తోడ్పడాలని ఆత్మకూరు జోన్ రైతులు కోరినారు పై సమస్యల పరిష్కారం కొరకు తేదీ 19- 10- 2024 రోజున కొత్తకోట ఆర్కే దాబా నందు జరిగే ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఉంటుంది ఎన్నిక తర్వాత యాజమాన్యంకు డిమాండ్ నోటీసు ఇచ్చేది ఉంటుంది కనుక రైతులందరూ పెద్ద మొత్తంలో తరలిరావాలని రాజన్న పిలుపునిచ్చారు.

## మంత్రి బస్సు డిపో పునర్ నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించండి అంగన్వాడీ కేంద్రాలు 500 వందలునిర్మించే విదంగా చుడండి

### డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : అక్టోబర్ 10 గురువారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి హాజరైమాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏటూరునాగారం బస్సు డిపో పునర్ నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు కేటాయించాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే గా ఎవ్వరు అడిగిన అధికారం లేక పోవడం వలన ప్రతిపక్ష నాయకురాలు గా అభివృద్ధి చెయ్యలేక పొయ్యాను అని చెప్పిన మీరు ఆదివాసీ దళిత బహుజన వర్గాల కోసం మీరు చేసిన అభివృద్ధి ఏమిటీ అని అన్నారు ఇప్పటికైనా ఆదివాసీ ఆడబిడ్డ ను అని చెప్పుకునే మీరు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి గా తడ్వాయి మంగపేట ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలలో అంగన్వాడీ శాశ్వత బిల్డింగ్ లేకపోవడం వలన అంగన్వాడీ టీచర్స్ ఆయమ్మ లు అందరు అనేక ఇబ్బందులకు గురివుతున్నారు కాబట్టీ ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీ దళిత బహుజన పిల్లల కోసం మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి గా 500వందల అంగన్వాడీ బిల్డింగ్ లు మంజూరు చేపించి నిర్మించాలని అన్నారు అదే విదంగా ఇచ్చిన మాట ప్రకారం ఏటూరునాగారం బస్సు డిపో కు 10కోట్ల నిధులుప్రభుత్వం నుండి మంజూరు చేపించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో డిగ్రీ కళాశాల ఏర్పాటు



కొయ్యలగూడెం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం ఎన్నో ఏళ్ల కల నెరవేర్చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళ్ళు గా ఎదురుచూస్తున్న కొయ్యలగూడెం మండల యువత కల నేరవర్చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొయ్యలగూడెం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల కోసం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రభుత్వాన్ని ఒప్పించి డిగ్రీ కళాశాల కోసం కృషి చేసి కళాశాల నిర్మించడానికి అనుమతులను తీసుకురావడం జరిగింది.. అతి త్వరలోనే కొయ్యలగూడెం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల నిర్మాణాన్ని ప్రారంభిస్తారని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరి బాబు మరియు జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు కొయ్యలగూడెం చెల్లన్న దొర,పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ సతీష్ , కోన కుమార్ కన్నయ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## బుట్టాయిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గంజి మధుబాబు ఎన్నిక



బుట్టాయిగూడెం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ పద్ధతిలో కమిటీ అధ్యక్షుడిగా గంజి మధుబాబు ను ఎన్నుకున్నారు.కార్యదర్శిగా మర్రి రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా శీలం కృష్ణమోహన్, కోశాధికారిగా పాముల మురళి, సంయుక్త కార్యదర్శిగా కారం భాస్కర్ లను ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంజి మధుబాబు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. పాత్రికేయుల సమస్యలు ఏవన్నా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన అన్నారు

## 32వ.డివిజన్ ఎల్బీనగర్ లో శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ....





రామగుండం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) :స్థానిక ఎల్బీనగర్ 32వ. డివిజన్లో ఉన్న పాత సిపిఐ ఆఫీస్ ప్రాంగణంలో, శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడవసారి నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా, అమ్మవారు శ్రీ సరస్వతి మాత అవతారాన్ని పురస్కరించుకొని దాతల సహకారంతో, అన్న ప్రసాద వితరణ ( అన్నదానం ) కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సాయంత్రం డప్పు చప్పులతో భక్తి రస సంకీర్తనలతో, అమ్మవారి బోనాలను పుర వీధుల గుండా తిరుగుతూ బోనాల వేడుకలను ఘనంగా జరుపుకొని, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవ సంస్థ వారు సంస్థ యొక్క జ్ఞాపికాలను 32వ. డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మెట్టం ఉదయరాజ్ చేతుల మీదుగా దాతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాతంగి శివరాజ్, మిట్టపల్లి అశోక్, చందా చంద్రమోహన్, చంద్రశేఖర్ ,తిప్పని సంపత్, చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక అక్రమ రవాణా మమ్మల్ని ఆపేదేవరు

### ఎవరి వాటా వాళ్లకే ఇచ్చామని ఇసుకాసురులు పలుచోట్ల విమర్శనలు

### కన్నెత్తి చూడని పలు సంబంధిత అధికారులు

### వేకువ జామున డంపింగ్ రాత్రి పంపింగ్

### నిద్రమత్తులో అధికార యంత్రాంగం

### రాత్రివేళలో ఆ రోడ్లమీద ప్రజలకు ఇబ్బందులు



ఆమదాలవలస(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : మండలంలో దూసి, ఇసుకలపేట లోజోరుగా అక్రమ ఇసుక రవాణ కట్టడిలో విఫలమైన అధికారులు అని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారట , ఇసుక పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక దందాను కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతోందని సమాచారం. పలు సంబంధిత శాఖల అధికారులకు ముడుపులు అందకపోతేనే ఇసుక ట్రాక్టర్లను, లారీలను పట్టుకుని జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం జరుగుతోందని, నెల నెలా ముడుపులు చెల్లిస్తే కళ్ల ముందే లారీల్లో ఇసుక తరలిపోతున్నా పట్టించుకోరనే విమర్శలున్నాయిట. ఆ చుట్టుపక్క ఉన్న ఆ మూడు గ్రామాలు వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు అని చుట్టుపక్క ప్రజలు జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయిట.నిత్యంపగలు ట్రాక్టర్లు తో పలు చోట్ల నిల్వలు, రాత్రి టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారట. ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో తప్ప మిగిలిన సమయాల్లో అధికారులు ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించడం లేదనే విమర్శలున్నాయిట. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయిట.పట్టించుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారట. ఇసుక అక్రమ రవాణా దారులు రేయింబవళ్లు ఇసుకను వాగునుంచి తరలిస్తున్నారట. ఈఅక్రమ ఇసుకను జిల్లా అధికారులు స్పందించాలని చుట్టుపక్కల ప్రాంత నివాసులప్రజలు ముక్త కోరుకుంటున్నారు.

## పేద మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటు లక్షాధికారులను చేయాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : పేద మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటు లక్షాధికారులను చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పేద మహిళల జీవన భృతి, ఆర్థిక ఎదుగుదలపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు.. పేద మహిళలను లక్షాధికారులను చేయాలనే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిఎంఈజిపి పథకం కింద 135 యూనిట్లు బాపట్ల జిల్లాలో స్థాపించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 66 యూనిట్లు మంజూరు కాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. సత్వరమే లక్ష్యాలు చేరుకోవాలని ఆయన సూచించారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద 4,500 యూనిట్లు స్థాపించడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. రూ.ఒక లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు రుణం పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. బ్యాంకర్లు సహకరించాలని, మహిళలను లక్షాధికారులను చేసే కార్యక్రమాల్లో బ్యాంకర్లు ప్రధాన పాత్ర పోషించాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పీడీ పద్మజ, డ్వామా పీడీ విజయలక్ష్మి, ఎల్ డి ఎం శివకృష్ణ, ఉద్యానవన శాఖ ఏడి జె జెన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పట్టే రెండు జాబ్స్ కొట్టే

**గురుకుల టీజీటీ, డిఎస్సి లాంగ్వేజ్ పండిట్ కు ఎంపికైన జోగు నిర్మల:**
**అక్షరమే ఆయుధంగా విజయం ఆమె సొంతం:**
**జోగు నిర్మల కి అభినందనల వెల్లువ:**
**పట్టు వదలకుండా ఏకకాలంలో రెండు కొలువులు:**
**మహిళలకు ఆదర్శంగా, యువతకు స్ఫూర్తిగా:**
**ప్రభుత్వఉపాధ్యాయురాలిగా ఎంపికైన జోగు నిర్మల:**
**అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న విజేత:**

కుత్బుల్లాపూర్,(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : తన మేనమామ జోగు రామచంద్రు ఆలోచనని అడుగుజాడల్ని అందిపుచ్చుకొని మేనమామ ఆదర్శమే ఆయుధంగా మల్చుకొని ముందుకు సాగి రెండు కొలువులు సాధించడంతో విజయం ఆమె సొంతమైంది.తన భర్త జోగు వెంకట్ తన తల్లిదండ్రుల కలలను నిజం చేసింది. ఎంచుకున్న లక్ష్యం కోసం ఎన్ని అవరోధాలు ఎదురైనా పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధించవచ్చునని నిరూపించింది జగద్గిరిగుట్ట కు చెందిన జోగు నిర్మల. చిన్ననాటి నుండే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కలలు కని అనేక ఇబ్బందులు ఎదుర్కొని తన కల సాకరం చేసుకుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తెలుగు లాంగ్వేజ్ పండిట్ గా ఎంపికైంది.ఒకటి నుండి ఐదో తరగతి వరకు జగద్గిరిగుట్ట రిక్షాపుల్లర్ కాలనీ ప్రైవేట్ పాఠశాలలో చదివి గురుకుల ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాసి మహేంద్రహిల్స్ సీట్ సంపాదించి ఆరు నుండి పదోతరగతి వరకు మహేంద్ర హిల్స్ గురుకుల పాఠశాల లో ఇంటర్ మీడియట్ గౌల్లిదొడ్డి గురుకుల కళాశాల లో చదివి, డిగ్రీ బేగంపేట్ ప్రభుత్వ కళాశాల లో, పీజి సూర్యాపేట లో, సాహితి కాలేజ్ తిరుమలగిరి లో



బిఈడి పూర్తి చేసింది.అనేక ఆర్థిక ఒడిదుడుకులను అధిరోహించి భర్త జోగు వెంకట్ (జర్నలిస్ట్ ) సహకారంతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది.చేవెళ్ల షాబాద్ లో గురుకుల టీచర్ గా పనిచేస్తూ నేడు తెలుగు పండిట్ గా ఎంపికై బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందుకుంది.మేడ్చల్ జిల్లా లో తెలుగు పండిట్ పోస్ట్ ఒకటే ఉండగా ఆ పోస్ట్ దక్కించుకున్న ఘనత నిర్మలకకు దక్కింది. హర్షం వ్యక్తం చేసిన స్థానికులు:జోగు నిర్మల ప్రభుత్వ తెలుగు పండిట్ గా ఎంపికవడం పట్ల కుటుంబ సభ్యులు,స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.తమ ప్రాంతానికి చెందిన నిర్మల తమకు గౌరవం తెచ్చేలా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం హర్షనీయం అని అన్నారు.వివాహం అయి 20 ఏళ్ళు అయినా తన పట్టు వదలని ఆకుంఠిత దీక్షతో ప్రభుత్వ ఉద్యోగం సాదించాలనే లక్ష్యాన్ని చేరుకుని ఎందరికో ఆదర్శం గా నిలిచిందని కొనియాడారు.

## ప్రతి నీటి బిందువుని ఒడిసి పట్టుకుంటేనే జల వనరులను సంరక్షించుకోగలమ్, శంభునాథ్ గుప్తా



బాపట్ల (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ప్రతి నీటి బిందువుని ఒడిసి పట్టుకుంటేనే జల వనరులను సంరక్షించుకోగలమని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శంభునాథ్ గుప్తా తెలిపారు. ఎనిమిది రాష్ట్రాలలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఢిల్లీ నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. జల వనరులను ఇప్పుడు సంరక్షించుకుంటేనే భావితరాలకు నీటిని అందించగలమని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. జల శక్తి అభియాన్ కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేదీ వరకు భారత దేశమంతా నిర్వహిస్తుందన్నారు. జన్ భాగిధారి, జల సంచాయ్ కార్యక్రమాలు విస్తృతంగా జరపాలన్నారు. వర్షపు నీటిని భద్రపరచుకుంటేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించగలమన్నారు. వర్షపు నీరు భూమిలోకి వెళ్లేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. తద్వారా భూగర్భ జలాలు మరింత పెరుగుతాయని తెలిపారు. చెరువులు, నీటి కుంటలు, ట్యాంకులను రీఛార్జ్ చేసుకుంటేనే జల వనరులను భద్రపరచుకోగలమన్నారు. సంరక్షించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇష్టమైన కార్యక్రమాలను చేపడుతున్నారని వివరించారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి డ్వామా పిడి విజయలక్ష్మి,పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమాల అనంతరం పిఏసీ చైర్మన్ గా ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ..





రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : అసెంబ్లీ ప్రాంగణంలో దసరా పర్వదినం సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఛాంబర్ లో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పుష్పగుచ్చం అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నర్సింహా చార్యులు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్, రాగం నాగేందర్ యాదవ్,నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మరియు నాయకులు సంజీవ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజు, మారబోయిన రాజు యాదవ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రసాద్, కోనేరు ప్రసాద్ , శ్రీనివాస్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, అక్బర్ ఖాన్, పోతుల రాజేందర్, అనిల్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, మహమ్మద్ ఇబ్రహీం, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్ , చైతన్య నరేందర్ బల్లా, శశాంక్ , కంది జ్ఞానేశ్వర్, మధుకర్, పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## గాజులరామారంలో కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**శ్రీశ్రీశ్రీ నకులేశ్వరి దేవి సిద్దిపీఠం ఫౌండర్ చైర్మన్ నందుస్వామి**




కత్బుల్లాపూర్ (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో నవంబర్ రెండవ తేది నుండి ఆరవ తేదీ వరకు గాజులరా మారంలోని భారత్ పెట్రోల్ పంపు పక్కన కైలాస్ హిల్స్ లో కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ నకులేశ్వరీ దేవి సిద్దిపీఠం చైర్మన్ నందు స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ రెండవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు రోజు సాయంత్రం 6 గంటల నుండి అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు,ఇట్టి కార్యక్రమానికి భక్తుల నుండి అశేష ఆదరణ లభిస్తున్నట్లు ఆయన హర్షం వ్యక్తం చేశారు,కావున భక్తాగ్రేసరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని దేవుని కృపకు ఆరాధ్యులు కాగలరని ఆయన అన్నారు.కోటి దీపోత్సవం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమిస్తున్న శివారెడ్డి, అఖిలేశ్వర్, శ్రావణ్ కుమార్, శివకుమార్, రవితేజ శర్మ, లలిత్ రాజ్,సాయిరాంచేస్తున్న సేవలను ఆయన కొనియాడారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..!!

**బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి,.!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : జిల్లా పోలీస్ కార్యాలయం నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, పాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖలో పని చేసే పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబసభ్యులు బతుకమ్మ వేడుకకు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.పూలను పూజిస్తూ,ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నారు అన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ, ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు.జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,కష్టాలను తొలగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎస్పీగారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఏ ఆర్ డి.ఎస్.పి వీరేష్ , లు డేవిడ్ రాజ్, అంజాత్ పాషా గార్లు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, జిల్లా లోని పోలీస్ అధికారులు, సిబ్బంది, డిపిఓ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## రతన్ టాటా మృతి భారతదేశానికి తీరని లోటు:- కందుల వేణు వర్ధన్.



పొన్నూరు (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) :రతన్ టాటా మృతి భారతదేశానికి తీరని లోటు అనీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. దేశం గర్వించే వ్యాపార శిఖరం,గొప్ప మేధావిగా ఎన్నో కొత్తఆవిష్కరణలకు సృష్టికర్తగా, కోట్లాది మంది యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వారి సృజనాత్మకతను వెలికి తీసిన గొప్ప పారిశ్రామిక వేత్త అని పేర్కొన్నారు.వారు సంపాదించిన డబ్బులో సమాజ సేవకు అధికంగా వినియోగిస్తూ, దాన ధర్మాలు చేయడంలోళ అపరదానకర్ణుడిగా పేరొందారన్నారు.ఎంత ఎదిగినా నిరాడంబరంగా సాగిన వారి జీవనం ఎందరికో ఆదర్శనీయ మన్నారు.ఉన్నత భావాలు గల మానవతావాదిని కోల్పోవడం తీవ్ర విచారకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు కందుల వేణు వర్ధన్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నిరుపేదల పెన్నిధి.సీఎం సహాయ నిధి అందించిన : డిప్యూటీ మేయర్ ...



కత్బుల్లాపూర్ (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 48000వేల రూపాయలు మరియు 17500 వేల రూపాయల విలువగల “సీఎం సహాయనిధి” (ప్రసాద్ యాదవ్ లక్ష్మి) లబ్ధిదారులకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి కిరణ్, బాలాజీ నాయక్, 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా శ్రీను, యువకులు ప్రవీణ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి సీనియర్ నాయకులు కొప్పుల గంగ బాబు



టి నరసాపురం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం ఆల్లంచర్ల కొత్తగూడెం గ్రామం టిడిపి సీనియర్ నాయకులు కొప్పుల గంగబాబు క్యాంపు కార్యాలయంలో మర్యాద కలసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే చీర్రి బాలరాజు గెలుపు కు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గుర్తించి మొదటి జాబితాలో కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అవుతుందని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్ర ట్రికర్ చైర్మన్ బోరాగాం శ్రీనివాస్ ఇద్దరు అభివృద్ధిలో పోలవరం నియోజకవర్గం అభివృద్ధి లో పరుగులు పెడుతుందని అన్నారు టి.నరసాపురం మండలంలో నీ 15 పంచాయతీ లో ను రోడ్లు డ్రైనేజీ మంచినీటి సమస్య లు ఏమి ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని ఆయన అన్నారు.

## పారదర్శకంగా మద్యం పాలసీ టెండర్లు



రేపల్లె (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మద్యం పాలసీని పారదర్శకంగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో టెండర్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె మున్సిపల్ పరిధిలో 3 షాపులు, రూరల్ పరిధిలో 4 షాపులు మరియు భట్టిప్రోలు మండల పరిధిలో 5 షాపులు మొత్తం 12 షాపులకు, నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలోని నగరము పరిధిలో 3 షాపులు, నిజాంపట్నం మండల పరిధిలో 4 షాపులు చెరుకుపల్లి మండలం పరిధిలో 5 షాపులకు మొత్తం 12 షాపులకు టెండర్ల ప్రక్రియ నడుస్తుందన్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు టెండర్ల ప్రక్రియ స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రేపల్లె నగరం ప్రొబిషనల్ ఎక్సైజ్ శాఖ పరిధిలో మొత్తం 24 షాపులకు గాను 200 మందికి పైగా టెండర్లు వేసినట్లు చెప్పారు. టెండర్లను వేయాల్సిన వారు ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్ విధానంలో 11వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేయవచ్చు అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1800 పైగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. టెండర్ల ప్రక్రియ ముగిసిన వెంటనే ఈనెల 12వ తేదీన బాపట్లలో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో లాటరీ పద్ధతిలో షాపుల టెండర్లను తీయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తుదారుడు రూ. రెండు లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించి టెండర్ లలో పాల్గొనవచ్చు అని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా మద్యం షాపుల విషయంలో అధికార యంత్రాంగం పారదర్శకంగా ఎంపీకి ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్. దివాకర్, ఎస్సై రాజశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమం



రేపల్లె(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు రేపల్లె మండలం లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శోభారాణి తెలియజేశారు . గురువారం మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందన్నారు 14వ తేదీ కారుమూరు పేటేరు మూర్లవారిపాలెం గ్రామాలు 15వ తేదీ గుడ్డికాయలంక బేతపూడి గ్రామాలు 16వ తేదీ కామరాజు గడ్డ నార్త్ చాటర్ గడ్డ పెనుమూడి గ్రామాలు 17వ తేదీ కామరాజు గడ్డ సౌత్ నల్లూరు పెద్దారావుపల్లి చిన్న అరవపల్లి గ్రామాలు 18వ తేదీ తుమ్మల కోటమిరప నల్లూరిపాలెం ఉప్పూడి గ్రామాలు 19వ తేదీ చూడాయపాలెం కైతేపల్లి విశ్వేశ్వరం గ్రామాలు 20వ తేదీ మూలగుంట గంగడి పాలెం వడ్డీ వారి పాలెం విరాట్ లంక గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందని ఆగు తెలియజేశారు ఈ కార్యక్రమాలలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామ అధికారులు పాల్గొనాలని ఆమె తెలియజేశారు

## సరస్వతి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....





కుత్బుల్లాపూర్ (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : నిన్న సాయంత్రం 128 – చింతల్ డివిజన్ హనుమాన్ దేవాలయం, ఎన్. ఎల్.బి నగర్, పద్మశాలి బస్తీ, వల్లభాయ్ పటేల్ నగర్, వివేకానంద నగర్ బస్తీలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని సరస్వతి అమ్మవారి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.

**ఎన్.ఎల్. బి.నగర్ లో...**

అమ్మవారి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎన్.ఎల్ .బి నగర్ లోని హనుమాన్ దేవాలయం మరియు బస్తీల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభాకర్ గుప్త, కూన జగన్ గౌడ్, ఆర్.కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గిరిధర్ గౌడ్, ప్రశాంత్, సంపత్ గౌడ్ తదితరులు...

**పద్మశాలి బస్తీ లో...**

పద్మశాలి బస్తీ లో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, సాయి, సంతోష్, రాజు, కవిత, జ్యోతి, అనురాధ, జ్యోతి ప్రభ, స్వాతి, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

**వల్లభాయ్ పటేల్ నగర్ లో....**

వల్లభాయ్ పటేల్ నగర్ లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కుమార్ యాదవ్, నర్సింహా రెడ్డి, సోహేల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద నగర్ లో....**

వివేకానంద నగర్ లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు స్వప్న, నాగ రాణి, రేణుక, శ్రీహరి, ప్రసాద్, పవన్, శ్రీధర్ రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బస్వరాజు, శేఖర్ రావు, శౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లంవారి గూడెం లో పిచ్చి మొక్కలకు నిలయంగా గ్రామ సచివాలయం



బుట్టాయిగూడెం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ఈ కనిపించే బిల్డింగు ఒక ఇల్లు లాగా గాని లేకపోతే ఒక హాలు లాగా గాని అనుకుంటే మీ పొరపాటే కదా సారాంశం లోకి ముందుకెళితే ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం తెల్లం వారి గూడెం అనే గ్రామంలో గత వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ లో మొదలుపెట్టిన సచివాలయం రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్ గా అనుకుని పని ప్రారంభించి ఐదు సంవత్సరాలు గడిచింది ఇప్పుడు ఈ కనిపించే బిల్డింగు మేకలకు కొలువై బూతు బంగ్లా లాగా ఉన్న పరిస్థితి ఏర్పడింది అప్పట్లో దీనికి వచ్చినటువంటి నిధులు ఏమయ్యాయి ఎవరు మాయం చేశారు ఎవరి దగ్గరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయి ఇక్కడ వచ్చినటువంటి హెల్త్ సెంటర్ ఎక్కడికి వెళ్ళింది ఇక్కడ ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రం ఎక్కడికెళ్ళింది అవసరానికి ఉపయోగపడని రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్లో సచివాలయం అని చెప్పి ప్రజాధనాన్ని వృధా చేసినటువంటి



అధికారులు ఎవరు నాయకులు ఎవరు ఈ విషయంపై సరైనటువంటి విచారణ జరిపించి ఇప్పుడున్నటువంటి కూటమి ప్రభుత్వం లో అధికారులు గానీ నాయకులు గానీ దోషులను శిక్షించాలని ఆ గ్రామానికి సచివాలయాన్ని త్వరగా నిర్మించి ఇవ్వాలని కోరుకుంటున్నా గ్రామస్తులు

## రుద్రమ్మ కోట లో దుర్గా దేవీ అవతారం తో భక్తులకు అమ్మవారు దర్శనం



వేలేరుపాడు (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లావేలేరుపాడు మండలం వెలేరుపాడు మండలం లో ఉన్న రుద్రం కోట గ్రామములో విజయదశమి పండుగ సందర్భంగా రుద్రంకోట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా అమ్మవారు దుర్గా దేవీ అవతారం తో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం భక్తులుఅమ్మ వారికి కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి సారె అందించి అమ్మవారి అనుగ్రం పొందారు. అమ్మవారికి సమర్పించిన తీర్థ ప్రసాదాలను కమిటీ వారు భక్తులకు పంపిణీ చేయటం జరిగినది. సాయంత్రం చిన్నారులు, మహిళలు బతకమ్మ ఆట లో పాల్గోవటం తో గ్రామం అంతా సందడి వాతావరణం నెలకొంది.



## రేపల్లె నియోజకవర్గం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో జగన్ భేటీ...



రేపల్లె (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : తాజా పరిణామాలతో పాటు నియోజకవర్గంలోని పార్టీ స్థితి గతులపై ఆరా తీసి మరింత బలోపేతం దిశగా మూకుమ్మడిగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి కోరారు అని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఇన్చార్జి డాక్టర్ ఈ ఊరు గణేష్ తెలియజేశారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో కష్టాలు సహజమని...అవి శాశ్వతం కాదు...ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని భరోసా కల్పించారన్నారు.. తన తండ్రి సీఎం అయినను ఎన్నెన్నో ఒడిదుడుకులు దుర్కొని పదరాని పాట్లు పడ్డారని గుర్తు చేశారు. నాపై తప్పుడు కేసులు పెట్టి 16నెలలు జైల్లో పెట్టారు... అయినా ప్రజలు నన్ను నమ్మి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారని ఆయన తెలియజేశారు మంచివైపు దేవుడు తప్పకుండా ఉంటాడు అని అన్నారు మోపిదేవి వెంకటరమణ పార్టీని వీడటం బాధాకరం... ఎంతో నమ్మకస్తులుగా ఉంటూ... ఉన్నట్టుండి పార్టీకీ వెన్నుపోటు పొడుస్తాడని ఏనాడు ఊహించలేదని జగన్మోహన్ రెడ్డి తన ఆవేదనను వ్యక్తం చేశారు. మోపిదేవి అన్న విషయంలో ఎప్పుడూ తప్పు చేయలేదని... అన్ని వేళలయందు సానుకూలంగా స్పందించాననీ...వాళ్ళ ఇతిహాసాలు కోసం నమ్మక ద్రోహం చేశారనీ జరిగిన విషయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడన్నారు.

### మండలి రద్దు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు..



పదవిపోకుండా స్థాయికి మించి హుందాగా రాజ్యసభకు కూడా పంపామని తెలియజేశారు డాక్టర్ గణేష్ అన్న భోళా శంకరులు... లోకోపకారి...మీ మీ అమూల్యమైన ఆశీస్సులను కలకాలం నిండుకుండవలె అందించాలని నేడు తన క్యాంపు కార్యాలయంలో రేపల్లె నేతలతో చిరునవ్వు లొలికిస్తూ మాట్లాడారని తెలియజేశారు వీరి వెంట ఎంపీపీ మత్తి దివాకర్ రతన్ ప్రసాద్ చిమట బాలాజి చిత్రాల ఓబేదు కామినేని కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు యార్లగడ్డ మదన్మోహన్ ఉన్నారు

## సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి...

-11 న కాకుండా దసరా తర్వాతనే కార్మికులకు ఉత్పత్తిపై వివరించాలి...

-భోజనాలకు బదులుగా కార్మికులకు గిఫ్టులు ఇవ్వాలి...

-ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్...




రామగుండం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తిగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సూచించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.సింగరేణిలో ఏ నిర్ణయం తీసుకున్న స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే విధంగా రాజకీయ జోక్యం లేకుండా స్వేచ్ఛగా ఉండే విధంగా చూడాలని అన్నారు. గత ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని, ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటిది జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈనెల 11న. యాజమాన్యం ప్రభుత్వం కార్మికులకు ఉత్పత్తి ఉత్పాదకలపై అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించ కార్యక్రమం దసరా తర్వాత నిర్వహిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. దసరా సందర్భంగా కార్మికుల హాజరు శాతం తగ్గుతుందని ,దానివల్ల కార్మికులకు అనుకున్న స్థాయిలో రీచ్ కాదని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మికుల కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేయడం అనేది సరికాదని కార్మికులకు ఎప్పటికీ గుర్తుండే విధంగా గిఫ్టులు, స్వీట్ బాక్స్ ఇస్తే బాగుంటుందని సూచించారు.11 న జరిగే కార్యక్రమం దసరా పండుగ తర్వాత ఏర్పాటు చేయాలని యజమాన్యాని, ప్రభుత్వాన్ని రాజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మతాంగి రామ్ చెందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, హైమత్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలలో సత్తా చాటిన స్టాఫ్ నర్స్ కుసుమ స్వరూప.....




రామగుండం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : అక్టోబర్ 8, 9 తేదీలలో సింగరేణి కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలు రామగుండం.2 ఏరియా లో నిర్వహించగా,ఈ పోటీలలో పాల్గొన్న ఏరియా హాస్పిటల్ స్టాఫ్ నర్స్ కుసుమ స్వరూప తన సత్తా చాటి సింగిల్స్ విభాగంలో విన్నర్ గా నిలువటమే కాకా, ఆర్జి -2 ఏరియా ఓ.సి.పి -3 క్రీడాకారిణి దొంగ దీప్తి తో కలిసి డబుల్స్ విభాగంలో కూడా విజేతలుగా నిలిచి, తమ సత్తా చాటి సౌత్ ఈస్ట్రాన్ కోల్ ఫీల్డ్స్,బిలాస్ పూర్ లో జరిగే కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పలువురు రెండు విభాగాలలో మొదటి స్థానం సాధించిన స్వరూపను వ్యక్తిగతంగా అభినందిస్తూ ,యువ క్రీడాకారిని ప్రోత్సహిస్తూ ఆమెతో తో జట్టు కట్టి మొదటి ప్రయత్నంలోనే విజేతగా నిలుపడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హాస్పిటల్ స్టాఫ్, క్రీడాకారులు స్వరూపను, దీప్తికి అభినందనలు తెలిపారు. కాగా కుసుమ స్వరూప క్రీడలలో ప్రతిభ కనపరుస్తునందుకు ఇటీవల నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని అందుకోవడం విశేషం.



# దాతాపూర్ గ్రామంలో ఘనంగా జరిపిన బతుకమ్మ పండగ..!!

-తెలంగాణ రాష్ట్రంలోఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ పండగ..!!

-అంగన్వాడి సెంటర్..టీచర్ భాగ్యలక్ష్మి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని దాతాపూర్ గ్రామంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు వివిధ పార్టీ నాయకులు బతుకమ్మ పండుగ నిర్వహిస్తూ తెలంగాణ ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండగ బతకమ్మ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే. చిన్నా పెద్దా తేడా లేకుండా వేడుకలలో పాల్గొన్నారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ అక్కలు అమ్మలు జరుపుకునేది బతుకమ్మ పండగ ఈ ఏడాది 2024 లో భాద్రపద అమావాస్య అక్టోబరు 02న వచ్చింది. ఆరోజు ప్రారంభమైనవేడుకలు తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగి... అక్టోబరు 10తో ముగుస్తాయి. దాతాపూర్ గ్రామంలో భాద్రపద అమావాస్య నుండి దుర్గాష్టమి వరకూ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. బతుకమ్మ ఆట ప్రారంభించినసంబరాలు ప్రారంభిస్తూ కొనసాగించారు.మొట్ట మొదటి రోజు బుధవారం భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజు జరిగినది. గురువారం ఆశ్వయుజ శుక్ల పాడ్యమి అటుకుల బతుకమ్మ రెండో రోజు అటుకుల బతుకమ్మ నవరాత్రి కలశ స్థాపన రోజు జరుపుకున్నారు. శుక్రవారం ఆశ్వయుజ శుక్ల విదియ ముద్దపప్పు బతుకమ్మ మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ ఆశ్వయుజ శుక్ల తదియ - నానే బియ్యం బతుకమ్మ నాలుగో రోజు నానేబియ్యం బతుకమ్మ శనివారము ఆశ్వయుజ శుక్ల చవితి - అట్ల బతుకమ్మ ఐదో రోజు ఆదివారము అట్ల బతుకమ్మసోమవారం ఆశ్వయుజ శుక్ల పంచమి - అలిగిన బతుకమ్మ ఆరో రోజు మంగళవారంఅలిగిన బతుకమ్మ - ఈ రోజు అమ్మవారికి నైవేద్యం సమర్పించరు ఆశ్వయుజ శుక్ల షష్టి - వేపకాయల బతుకమ్మ ఏడో రోజు బుధవారం వేపకాయల బతుకమ్మ గురువారం ఆశ్వయుజ శుక్ల సప్తమి వెన్నముద్దల బతుకమ్మ ఎనిమిదో రోజు శుక్రవారంవెన్నముద్దల బతుకమ్మ ఆశ్వయుజ శుక్ల అష్టమి ( దుర్గాష్టమి) సద్దుల బతుకమ్మ బతుకమ్మ పండుగలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. ఈ రోజు బతుకమ్మలను గడిచిన 9 రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. ఈ రోజు ఆఖరి రోజు కావడంతో భారీ బొడ్డెమ్మలు తయారు చేసి బతుకమ్మ ఆటలు నిర్వహించారుఆడిపాడినతర్వాత.. బొజ్జమ్మలను తీసుకెళ్లి నిమజ్జనం దగ్గరకు తీసుకువెళ్లి అక్కడ కొంతసేపు ఆటలాడుతూ పాట లు పాడుతూ బతుకమ్మ పూజలు పూర్తి చేశారు. ఈ వేడుక దుర్గాష్టమి రోజుజరుపుకుంటారు బతుకమ్మ పండగ తెలంగాణలో ఎప్పుడు ప్రారంభమైందో చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు కానీ వేల ఏళ్ళుగా కొనసాగుతోందని చెప్పేందుకు చాలా కథలున్నాయి. దీని వెనుక ఎన్నో కథలు చెబుతారు. జగన్మాత మహిషాసురుడిని చంపిన తర్వాత అలసటతో మూర్ఛపోయిందట. ఆమెను మేల్కొలిపేందుకు స్త్రీలంతా బతుకమ్మా పాటలు పాడారట. ఆటలుఆడుతూసరిగ్గా పదో రోజు ఆమె నిద్రలేచిందని అప్పటి నుంచి బతుకమ్మ వేడుక జరుపుకుంటున్నాని ఓ కథనం ప్రచారంలో ఉంది. ఈ వేడుకలో అలిగిన బతుకమ్మ రోజు మినహా మిగిలిన రోజుల్లో అమ్మవారికి రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తుంటారు. ఈ వేడుకల్లో పాల్గొనే తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగను నిర్వహించారు. దాతాపూర్ గ్రామంలోబతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ. తదుపరి బోనాలను గ్రామపంచాయతీ ఆవరణములో మరియు బతుకమ్మ ఆటలు ఘనంగా కొనసాగించారు. గ్రామంలోని అమ్మలు అక్కలు అందరు కూడా అంగరంగ వైభవంగా బొడ్డెమ్మలు తయారుచేసి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులు కలిసి బతుకమ్మ ఆటలు నిర్వహించారు.... పంచాయతీ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ పండుగ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ నిర్వహిస్తూ అదేవిధంగా హనుమాన్ మందిరం దగ్గర అక్కడ ఒక టీం గాతయారయ్యి....హనుమాన్ మందిరం కు దగ్గర ఉన్న ప్రతి ఇంటి నుండి బొడ్డెమ్మలను తీసుకువచ్చి ఒక దగ్గర కూడ గట్టి ఆ కాలనీలో ఉన్న అమ్మలు అక్కలు అందరూ ఏకమై కూడా ఆటలతో పాటలతో కోలాటాలు వేసుకుంటూ బతుకమ్మ సంబరాలలో మునిగిపోయారూ .బతుకమ్మ సంబరాలలో మహిళలందరూ ఆటలలో నిమగ్నమై పోయినారు అక్కలు అమ్మలు రోజంతం పొలం పనికి పోయిన గాని ఉల్లాసంతో, ఉత్సాహంసో ప్రతిరోజు సంబరాలతో ఆడుకునేవారు.ప్రతిరోజు బతుకమ్మ సంబరాలపై ఆటలలో పాటలతో మునిగిపోయారు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడే అక్కలు అమ్మలు అందరు కలిసి బతుకమ్మ సంబరాలు ఉత్సాహంతో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. గ్రామంలోని వాడవాడలో గల్లి గల్లిన గ్రామ ప్రజలుడ్వాక్రా సంఘాల మహిళలు.. మహిళ సోదరి మనమంతా బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. మధ్యాహ్నం3 గంటల నుండి ఇంటి ముందు వారు వారి కుటుంబంతో బతుకమ్మ సంబరాలు పాల్గొని ఐదు గంటలకు గంటలకు బతుకమ్మ నిమజ్జనానికి బయలుదేరిన గ్రామ మహిళాలు అక్కలు అమ్మలు అందరూ ఆడుకుంటూ పాడుకుంటూ నిమజ్జనానికి బయలుదేరినారు. అమ్మలకు తోడుగా గ్రామంలోని అన్నదమ్ములు అంత వారికి తోడుగా సేవలందిస్తూ ఉంటూ డిజెలతో యువతి యువకులు ఆడుకుంటూ పాడుకుంటూ బయలుదేరినారు. బతుకమ్మ సంబరాలు పాల్గొన్న గ్రామంలోని అమ్మలు అక్కలు యువతి యువకులు ఆటపాటలతో నిమజ్జనానికి బయలుదేరినారు. గ్రామం నుండి బయలుదేరుకుంటూ ఆటపాటలతో వెళ్లి నిమజ్జనం దగ్గర గ్రామంలోని మహిళలు భాగ్యలక్ష్మి, శిరీష, పావని, ధనలక్ష్మి, ఈశ్వరిక అందరూ బతుకమ్మ సంబరాలు పాల్గొని బొడ్డెమ్మలు నిర్వహించి ఆటపాటలతో ఆడుకుంటూ పాడుకుంటూ ఆనంద ఉత్సవాలలో నిలిచిపోయారు. ఇలాంటి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నటువంటి అమ్మలు అక్కలు అందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అని జరగకుండా సంతోషంగా జరుపుకున్నామని మహిళలు అమ్మలు అక్కలు, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,చిరంజీవి, భోజిరెడ్డి, అనిల్,సంపత్ రెడ్డి,గ్రామ పెద్దలు ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా పొదుపు సంఘాలమహిళలు, బతుకమ్మ పండుగ సంబరాలలోయువతి యువకులు పాల్గొన్నారు.



## ప్రముఖుల దీవెనలతో "జనం రిపోర్టర్" ఎడిటర్ సాయికుమార్ జన్మదిన వేడుకలు..



పొన్నూరు (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గురువారం" జనం రిపోర్టర్"తెలుగు దినపత్రిక ఎడిటర్ మార్పు సాయికుమార్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తోట రాంబాబు ,వివిధ పత్రిక ప్రతినిధుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఎడిటర్ సాయికుమార్ కు మనసారా దీవెనలు అందించి ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవెనలు అందించి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. నియోజకవర్గ పరిధిలో పలువురు పత్రిక ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పి.అంకంపాలెం లో దుర్గా దేవీ అవతారం తో భక్తులకు అమ్మవారు దర్శనం



జీలుగుమిల్లి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం పంచాయితి పి. నారాయణ పురం గ్రామంలో ఎమ్మెల్యే బాలరాజు ఎంపిటిసి నాలీ శ్రీను ఆధ్వర్యంలో గ్రామములో అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. విజయదశమి పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా అమ్మవారు దుర్గా దేవీ అవతారం తో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం భక్తులుఅమ్మ వారికి కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి సారె అందించి అమ్మవారి అనుగ్రం పొందారు. అమ్మవారికి సమర్పించిన తీర్థ ప్రసాదాలను కమిటీ వారు భక్తులకు పంపిణీ చేయటం జరిగినది. సాయంత్రం చిన్నారులు, మహిళలు బతకమ్మ ఆట లో కోలాటం పాల్గోవటం తో గ్రామం అంతా సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాలి శ్రీను ఎమ్మెల్యే సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి.



రేపల్లె (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 30వ తేదీ నుండి నవంబర్ ఆరో తేదీ వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ వారి వెబ్ సైట్ లో ఓటు నమోదు చేసుకోవచ్చునని అలాగే ఎమ్మెర్వో కార్యాలయం ద్వారా కూడా ఫారం 18 ధాఖలు చేసి ఓటు నమోదు చేసుకోవచ్చునని రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కొరకు కౌంటర్ ఏర్పాటు చెయ్యబడినది అని మంత్రి అనగాని సోదరుడు అనగాని శివప్రసాద్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం 18లో పాస్పోర్ట్ ఫోటో గెజిటెడ్ ఆఫీసర్ చే ధృవీకరించిన డిగ్రీ సర్టిఫికెట్ నకలులి, ఓటర్ ఐడి కార్డులి, ఆధార్ కార్డు కూడా జతపరచాలిఓటరుగా నమోదు కావడానికి జూన్ 2021లోపు డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండవలెనుఅని తెలియజేశారు ఈ అర్హతలున్నవారు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చెయించుకోండి 10ం2ం3 పద్ధతిలో డిగ్రీ పాసైన వారు మాత్రమే ఓటరు నమోదుకు అర్హులు. అలాగే ఇంజినీరింగ్, మెడిసిన్, సీఏ ఇతర పీజీ డిప్లొమా పూర్తి చేసిన వారు కూడా ఓటరు నమోదుకు అర్హులు. 10వ తరగతి తరువాత దూరవిద్యలో పూర్తి చేసిన వారు అనర్హులుఅని తెలియజేశారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



కోటపల్లి, (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : కోటపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా మహిళలు రంగురంగుల పూలతో చిన్న పెద్ద అనే తేడా లేకుండా బతుకమ్మలను అందంగా అలంకరించి, బతుకమ్మల చుట్టూరా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు భవిష్యత్తును ఇవ్వాలి ఉయ్యాలో అంటూ రైతులకు మంచి పంట దిగుబడులు కలిగించాలి ఉయ్యాలో అంటూ ఆట పాటలతో సంతోషంగా ప్రజలను కాపాడాలని ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో వడ్డపోలమాంబ అమ్మవారు



రేపల్లె (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని వివిధ దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు గురువారం పట్టణంలోని రెల్లి కాలనీలో ఉన్న వడ్ద పూలమాంబ దేవాలయంలో అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ చేశారు, పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం శ్రీ సోయంబు రామలింగేశ్వర స్వామి దేవాలయం వినాయకుని దేవాలయం శ్రీ భ్రమరాంబ చిన్న మల్లేశ్వర స్వామి దేవాలయం పాతపట్నంలోని శివాలయంలో అమ్మవార్లకు దుర్గాదేవి అలంకరణ చేశారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను సేకరించారు

## సద్దుల బతుకమ్మ సంబరాలు వేడుకలో మహిళలు ప్రజా ప్రతినిధులు



జిన్నారం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : జిన్నారం మండలం గడ్డపోతారం చెట్ల పోతారం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతిని, పూలను ఆరాధించే పండుగ బతుకమ్మ . గురువారం గడ్డపోతారం చెట్ల పోతారం లో జరుపుకుంటున్న సద్దుల బతుకమ్మ . ఈ సందర్భంగా బతుకమ్మ పాటలతో ఆటలతో తమ సంతోషాన్ని ఇతరులతో పంచుకునే సామాజిక సంబురం ఈ పండగ ప్రజలు. పూలనే దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి, సాంప్రదాయం మన తెలంగాణకే దక్కిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందనీ గ్రామస్తులు స్పష్టం చేశారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకోవాలని గ్రామ ప్రజలు. గౌరీ మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలగోపాల్ ఆశయాలు ప్రతితరానికి ఆదర్శనీయం.



పొన్నూరు (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : బాలగోపాల్ ఆశయాలు ప్రతితరానికి ఆదర్శనీయం అని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకురాతి మురళీకృష్ణ అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని మానవ హక్కుల వేదిక గుంటూరు జిల్లా కార్యాలయంలో మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకులు, హక్కుల ఉద్యమ నాయకులు డా.కె.బాలగోపాల్ 15వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా మానవ హక్కుల వేదిక కన్వీనర్ జి ఎస్ రాయల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకురాతి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలగోపాల్ ఆశయాలైన సమాజమంతా స్వేచ్ఛ, సమానత్వం ఉండేంతవరకు మనమంతా అలుపెరుగని పోరాటం చేయాలన్నారు. హక్కుల స్పృహలో సమాజాన్ని చైతన్యపరిచి, బాలగోపాల్ ఆశయ సాధనకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కులనిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు తోడేటి శ్రీనివాస్, కిషోర్, గుడిసెవాసుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొలగాని వెంకటేశ్వర్లు, హక్కుల కార్యకర్తలు బేతాళ ప్రకాషరావు, షేక్ సుభాని మూకిరి సునీల్, ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఆరేటి రామారావు, తదితరులు పాల్గొని బాలగోపాల్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

## 657 మంది లబ్ధిదారుల ఖాతాల్లో త్రిఫ్ట్ ఫండ్ 80 లక్షలు

### జౌళి శాఖ ఏడి గోవిందయ్య



అమరచింత/ ఆత్మకూర్ వనపర్తి జిల్లా (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : యూనియన్ బ్యాంకు డిసిసి బ్యాంకు పరిధిలో 657 మంది చేనేత కార్మికుల లబ్ధిదారులకు 80 లక్షల త్రిఫ్ట్ పండు జమ అయినట్లు జోలి శాఖ ఏడి గోవిందయ్య తెలిపారు. గురువారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని డిసిసి బ్యాంకులో 340 మంది లబ్ధిదారుల ఖాతాల్లో త్రిఫ్ట్ పండ్ జమ చేయాలని వారి జాబితాను బ్యాంకు మేనేజర్ కు అందజేశారు. అనంతరం ఆయన అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో మేనేజర్ శివశంకర్ ను కలిసి 317 మంది లబ్ధిదారుల జాబితాను అందజేశారు. డిసిసి యూనియన్ బ్యాంకు పరిధిలో 657 ఖాతాలకు 80 లక్షలు మంజూరైనట్లు ఏడి తెలిపారు.త్రిఫ్ట్ ఫండ్ ను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ ను నిర్ణీత సమయంలో తేదీ:31.10.2024 లోపు డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.లింగ్య నాయక్ మిల్లర్లకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పట్టణంలోని కలెక్టరేట్ లోని అదనపు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సీఎంఆర్ ఖరీఫ్ రబీ 2023-24 డెలివరీల విషయం పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు పట్టిన బియ్యాన్ని (సీఎంఆర్) ఎఫ్.సి.ఐ కి మరియు సి. ఎస్. సీ కి 31.10.2024 లోపు డెలివరీ చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఖరీఫ్ 2024-25 ఖరీఫ్ సీజన్ కి సంబంధించి మిల్లర్లు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా



పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ వి. విజయ లక్ష్మి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

## 8వ రోజు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం 8వ రోజు దుర్గాదేవి అవతారంలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్, విఘ్నేశ్వర భవాని నగర్ లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణ నగర్ ఆలయంలోని అమ్మవారికి లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులు హాజరై హెూమంలో పాల్గొన్నారు. నారాయణ పేట సూర్యలక్ష్మి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి హెూమాన్ని నిర్వహించారు. ఉమాదేవి



సిల్వర్ గోపాల్ ఇందిరమ్మ దంపతులు దుర్గాదేవి పూజలో పాల్గొన్నారు. విగ్నేశ్వర భవాని నగర్ లో తిరుమల పద్మావతి రాజు పూజలు నిర్వహించారు.

## భైరవకోణలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీకాంత్

### అభిమానులుతో నెలకొన్న సందడి




కనిగిరి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలంలో ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోణలో టాలిహుడ్ హీరో శ్రీకాంత్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన అక్కడ ఉన్న జలపాతాన్ని వీక్షించి అనంతరం త్రిముఖదుర్గాం భిక అమ్మవారిని, కాలభైరవస్వామిని, సంఘమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శ్రీకాంత్ ను ఆలయ అధికారులు శేషవస్త్రా లతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. హీరో శ్రీకాంత్ అక్కడ వస్తున్నాడని తెలుసు కున్న ఆయనను సుచెందుకు ఆయన అభిమానులు మరియు చుట్టుప్రక్కల ప్రజలు అక్కడ వచ్చారు. వారి రాకతో అక్కడ సినీ సందడి నెలకొనింది. ఈయన వెంట పలువురు సినీ నటులు ఉన్నారు

## సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తు లను పూర్తి చేయాలి..!!

### పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థలు జిల్లా అదనపు కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలు ఇందిర మహిళా శక్తి క్యాంటిన్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. రెవిన్యూ, ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్, శాఖ ల సమన్వయము తో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు లను పరిశీలించి పూర్తి చేయాలనీ ఆదేశించారు. గుర్తించిన మహిళా శక్తి క్యాంటీన్



గ్రౌండింగ్ పనుల వివరాలు తెలపలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి గౌతమ్, ఐ ఎ ఎస్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ. జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో,గ్రామపంచాయతీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖ ల సమన్వయము తో పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా లో గుర్తించిన మహిళా శక్తి క్యాంటిన్ పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ లలో క్యాంటిన్ లు ఏర్పాటు చేసే మహిళలకు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పిడి మెప్మా రవికుమార్, మున్సిపల్ కమీషనర్ లు టౌన్ ప్లానింగ్ అధికారులు, డి టి సి పి ఓ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా బతుకమ్మ పండగ వేడుకలు..!!

### తెలంగాణ ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండగ బతుకమ్మ



చొప్పదండి,(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : తెలంగాణ ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండగ బతకమ్మ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే. చిన్నా పెద్దా తేడా లేకుండా వేడుకలలో పాల్గొన్నారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ అక్కలు అమ్మలు జరుపుకునేది బతుకమ్మ పండగ ఈ ఏడాది 2024 లో భాద్రపద అమావాస్య అక్టోబరు 02న వచ్చింది.ఆరోజు ప్రారంభమైనవేడుకలు తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగి... అక్టోబరు 10తో ముగుస్తాయి. చొప్పదండి పట్టణంలో భాద్రపద అమావాస్య నుండి దుర్గాష్టమి వరకూ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొట్ట మొదటి రోజు బుధవారం భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజు జరిగినది. గురువారం ఆశ్వయుజ శుక్ల పాడ్యమి అటుకుల బతుకమ్మ రెండో రోజు అటుకుల బతుకమ్మ నవరాత్రి కలశ స్థాపన రోజు జరుపుకున్నారు. శుక్రవారం ఆశ్వయుజ శుక్ల విదియ ముద్దపప్పు బతుకమ్మ మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ ఆశ్వయుజ శుక్ల తదియ - నానే బియ్యం బతుకమ్మ నాలుగో రోజు నానేబియ్యం బతుకమ్మ శనివారము ఆశ్వయుజ శుక్ల చవితి - అట్ల బతుకమ్మ ఐదో రోజు ఆదివారము అట్ల బతుకమ్మసోమవారం ఆశ్వయుజ శుక్ల పంచమి - అలిగిన బతుకమ్మ ఆరో రోజు మంగళవారంఅలిగిన బతుకమ్మ - ఈ రోజు అమ్మవారికి నైవేద్యం సమర్పించరు ఆశ్వయుజ శుక్ల షష్ఠి - వేపకాయల బతుకమ్మ ఏడో రోజు బుధవారం వేపకాయల బతుకమ్మ గురువారం ఆశ్వయుజ శు క్ల సప్తమి వెన్నముద్దల బతుకమ్మ ఎనిమిదో రోజు శు క్రవారంవెన్నముద్దల బతుకమ్మ ఆశ్వయుజ శుక్ల అష్టమి ( దుర్గాష్టమి) సద్దుల బతుకమ్మ బతుకమ్మ పండుగలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. ఈ రోజు బతుకమ్మలను గడిచిన 9 రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. గురువారం ఆఖరి రోజు కావడంతో భారీ బొడ్డెమ్మలు తయారు చేసి బతుకమ్మ ఆటలు నిర్వహించారు.ఆడిపాడిన తర్వాత.. బొజ్జమ్మలను తీసుకెళ్లి నిమజ్జనం దగ్గరకు తీసుకువెళ్లి అక్కడ కొంతసేపు ఆటలాడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ పూజలు పూర్తి చేశారు. బతుకమ్మ పండగ తెలంగాణలో ఎప్పుడు ప్రారంభమైందో చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు కానీ వేల ఏళ్లుగా కొనసాగుతోందని చెప్పేందుకు చాలా కథలున్నాయి. దీని వెనుక ఎన్నో కథలు చెబుతారు. జగన్మాత మహిషాసురుడిని చంపిన తర్వాత అలసటతో మూర్ఛపోయిందట. ఆమెను మేల్కొలిపేందుకు స్త్రీలంతా



బతుకమ్మా పాటలు పాడారట. ఆటలుఆడుతూసరిగ్గా పదో రోజు ఆమె నిద్రలేచిందని అప్పటి నుంచి బతుకమ్మ వేడుక జరుపుకుంటున్నాని ఓ కథనం ప్రచారంలో ఉంది. ఈ వేడుకలో అలిగిన బతుకమ్మ రోజు మినహా మిగిలిన రోజుల్లో అమ్మవారికి రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తుంటారు. కురుమ సంఘం వద్ద ఘనంగా బతుకమ్మ వేడుకలు చెప్పండి పట్టణంలోని స్థానిక కురుమ సంఘం వద్ద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు,బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నవరాత్రి ఉత్సవాలు నాలుగో వార్షికోత్సవం సందర్భంగా యువకులు కుల పెద్దలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మాజీ ఎంపిటిసి శరణ రెడ్డి బిజెపి నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సిములు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : ఉపాధ్యాయుడు, పి ఆర్ టి యు టీఎస్ వికారాబాద్ మండల శాఖ మాజీ అధ్యక్షులు, రచయిత, కవి, గాయకుడు నర్సిములులి ఇటీవల మరణించడం తో ఈరోజు వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ లోని వారి నివాసనికి వెళ్లి ఆయన చిత్రపటానికి నమస్కరించి వారి కుటుంబాన్ని పరామర్శించారు, వారిలో మనో ధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమం లో నాయకులు కౌన్సిలర్ గోపాల్, నాయకులు ఫయాజ్ మరియు అశోక్ లు ఉన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవరాత్రులు సందర్భంగా భోజనం నిరుపేదలకు పంపిణీ



పొదిలి (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : దసరా నవరాత్రులు సందర్భంగా పొదిలి శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు నిరుపేదలకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి రాధా గారి చేతులమీదుగా పొదిలి ఒంగోలు రోడ్ లోని కందిపప్పు మిల్లు ప్రక్కన టెంట్ వేసుకొని జీవనం సాగిస్తున్న యాచకులకు మరియు పొదిలి పాత పంచాయతీ ఆఫీసు ప్రక్కన ఉన్న ఒక ఏరియాలో నివసిస్తున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులకు పేరుపేరునా ఈ భోజనం అందుకున్న నిరుపేదలు మరియు యాచకులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాధా, ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతిని,పూలను పూజించే పండగ బతుకమ్మ,



పటాన్చెరు నియోజకవర్గం, (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : చిట్కుల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.. వేడుకలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన నీలం కవిత, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతిని, పూలను ఆరాధించే పండుగ బతుకమ్మ అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం చిట్కుల్ లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంతా గ్రామ గ్రామాన అక్క చెల్లెలు సంబరంగా నిర్వహించుకునే పూల పండగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ పాటలతో ఆటలతో తమ సంతోషాన్ని ఇతరులతో పంచుకునే సామాజిక సంబురం ఈ పండగ అని కొనియాడారు. పూలనే దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి, సాంప్రదాయం మన తెలంగాణకే దక్కిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందనీ స్పష్టం చేశారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఆ



గౌరీ మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిరవిల్లాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ....



రామగుండం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) :డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డీజేఎఫ్ జిల్లా కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి కుమార్ పాల్గొని ఫెడరేషన్ ప్రాధాన్యత, మీడియా స్వాతంత్ర్యం, పాత్రికేయుల హక్కుల పరిరక్షణ పై సమాచారాన్ని అందించారు. డీజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించడమే కాకుండా, వృత్తిపరమైన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, సమాజంలో జర్నలిస్టుల పాత్ర పై అభివృద్ధి కొరకై పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులు జర్నలిజంలో ఉన్న అనేక సమస్యలను, వాటికి పరిష్కార మార్గాలను తెలియజేశారు. డీజేఎఫ్ కార్యకలాపాలు, జర్నలిస్టులకు అందించే మద్దతు, అవగాహన కార్యక్రమాల పై వివరణ ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డీజేఎఫ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి రాజు,జిల్లా కార్యదర్శి పోతుల జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి పెల్లి శ్రీనివాస్, కల్లెపల్లి సతీష్ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, బెజ్జాల ప్రభాకర్, జిల్లా జాయింట్ సెక్రటరీ మహంకాళి సంపత్,కోశాధికారి పెయ్యాల రమేష్, ఐలి సాయి తదితరులు పాల్గొన్నారు.

## విజయ దశమి సంధర్భంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి....

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) :ఈ ఏడు విజయ దశమి సందర్భంగా ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నగరంలో జరిగే ఉత్సవాల నిర్వహణలో స్థానికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు , విభాగాల అధికారులు భాగస్వాములు కావాలని అన్నారు. సింగరేణి సౌజన్యంతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో అక్టోబర్ 12వ. తేదీ సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించే ఉత్సవాలలో ప్రజలను ఆహ్లాద పరిచేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. బతుకమ్మ , దసరా ఉత్సవాలకు సంబందించి ఎన్ టి పి సి సంస్థ రూ 25.00 లక్షలు కేటాయించడం హర్షణీయమని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ కూడా ఉత్సవాల నిర్వహణలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ఉత్సవాల నిర్వహణలో ఆయా సంస్థలు చేయవలసిన ఏర్పాట్లు ఇక ముందు కూడా అనవాయితీ గా కొనసాగాలని అన్నారు. రామ్ లీలా తో పాటు ప్రజలకు పూర్తి స్థాయి వినోదం అందించే సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించాలని అన్నారు. లేజర్ షో , ఫుడ్ స్టాల్స్ , ఆట యంత్రాలు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన పక్షంలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు వైద్యులు , ఔషధాలు , అంబులెన్స్ స్టేడియం లో అందుబాటులో ఉండాలని అన్నారు. అగ్ని మాపక యంత్రాలు కూడా స్టేడియం లో సిద్ధంగా ఇందాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రదర్శన తిలకించడానికి విచ్చేసే ప్రజల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయాలని అన్నారు. దసరా ఉత్సవాలను ఎక్కువ సంఖ్యలో ప్రజలు వీక్షించేందుకు అందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. దసరా రోజున కుటుంబ సభ్యులతో సహా స్టేడియం కు విచ్చేసి ఉత్సాహంగా గడపాలనిఆయన కోరారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ఎ సి పి రమేష్ , నర్సయ్య , సింగరేణి ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , ఎన్ టి పి సి అధికారి సూర్య నారాయణ , ట్రాన్స్ కో ఎ డి ఇ శ్రీనివాస్ , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో చలువ సప్రంతో శ్రీవారి ఉత్సవం



వేటపాలెం (అక్టోబర్ 10 జనం రిపోర్టర్) : మండల పరిధిలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ రాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలు జోరు వానలో సైతం కొనసాగాయి శ్రీవారిపై ఎలాంటి వర్షపు చుక్కలు పడకుండా చలువ సత్రం తో దేవస్థానం మూలవిరాట్ చుట్టూ ఉత్సవమూర్తులను గురువారం ఊరేగించారు ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షుడు పొగడ దండ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వాతావరణం అనుకూలించకపోవడంతో స్వామివారి మూలవిరాట్ చుట్టూ ఉత్సవమూర్తులను ఊరేగించి ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించామన్నారు భక్తులెల్లరు దేవస్థానం వద్దకు విచ్చేసి స్వామివారికి హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు అని తెలిపారు. ఈ సందర్భముగా నేడు నిర్వహించనున్న డాన్స్ బేబీ డాన్స్ పోటీల ను రేపటికి వాయిదా వేసినట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు సాయిని లక్ష్మీనారాయణ, బాణాల ఉమామహేశ్వరరావు, కార్యదర్శి అందే రవికుమార్, సహా కార్యదర్శులు రంగిశెట్టి సాంబశివరావు, అందే శ్రీనివాసరావు కోశాధికారి పొగడదండ వెంకటరమణ కమిటీ సభ్యులు పొగడదండ వెంకటేశ్వర్లు, నున్న రోశయ్య, పల్లక సత్యనారాయణ, అందే కృష్ణ, సాబినేని లలిత బాబు గోపు ఏడుకొండలు కాయల వెంకటరావు యదా సుబ్బయ్య బాణాల రాజా రావు పల్లక రామకృష్ణ గోపు కోటేశ్వరరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మీరందరూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండి



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర యువతను మోసం చేసిందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సిద్ధిపేట ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అక్టోబర్ 6 ఆదివారం ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు హామీలను నమ్మి జిల్లాల్లో ప్రచారం చేసిన యువత ఇప్పుడు నిరుద్యోగంతో అల్లాడుతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు హామీలను అమలు చేయకపోవడంతో వృద్ధులకు పింఛన్లు అందడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణాలను అమలు చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ మాజీ ఆర్థిక మంత్రి విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని నిరుద్యోగంపై హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచినా ఎలాంటి పురోగతి లేదని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ విస్మరించిందని ఆరోపించారు. "గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలి. గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు, రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు బంధును నిలిపివేశారు, రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నరు, పది నెలలు గడిచాయి అతీ గతి లేదు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండి. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలని పిలుపునిస్తున్నాను" అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలి: రాహుల్



కొల్హాపూర్: రాజ్యాంగ పరిరక్షణకు రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇందు కోసం పార్లమెంటులో చట్టాల ఆమోదానికి కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొల్హాపూర్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ, దేశంలో కులగణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందువల్ల ప్రతి కులంలో ఎంతమంది జనాభా ఉన్నారనేది తెలియడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై వారికి ఏమేరకు నియంత్రణ ఉందనేది తెలుస్తుందని అన్నారు.

జమ్ముూకశ్మీర్‌లో 'నామినేటెడ్' మంటలు!

"దేశ జనాభాలో 90 శాతం మందికి అవకాశాల తలుపులు మూసేశారు. జనాభాలోని ఒక చిన్నపాటి వర్గమే కీలకమైన విధాన నిర్ణయాలపై ఆధిపత్యం చెలాయిస్తోంది. దేశ జనాభాలో కనీసం 50 శాతం మంది ఓబీసీలు ఉన్నారు. 90 మంది టాప్ ఐఏఎస్ అధికారుల్లో ఈ వర్గం నుంచి కేవలం ముగ్గురే ఉన్నారు. అదేవిధంగా దళితులు, ఆదివాసీలు కలిసి జనాభాలో 23 శాతం ఉన్నారు. కీలక పదవుల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. దళితులు ముగ్గురు, ఆదివాసీలు ఒకరు ఉన్నారు. ఈ వాస్తవాన్ని మరుగుపరచేందుకే జనగణనను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. ఈ వర్గాలను అణగదొక్కేందుకే దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన చరిత్రను పాఠ్యాంశాలలోంచి కనుమరుగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని 'డి రిజర్వేషన్'తో రాహుల్ పోల్చారు. ఏళ్ల తరబడి రిజర్వేషన్లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అణగదొక్కుతున్నాయని విమర్శలు గుప్పించారు.

## ఈ రూట్‌లో నమో భారత్ ట్రయల్ రన్





**న్యూఢిల్లీ,:** దేశీయ రైల్వే నెట్‌వర్క్‌లో కీలక మార్పులు చోటు చేసుకుంటోన్నాయి. వందే భారత్‌తో దీనికి తెర తీసింది కేంద్ర ప్రభుత్వం. ఈ సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌కు అనూహ్య స్పందన లభిస్తోన్న నేపథ్యంలో- రైల్వేల్లో మరిన్ని ప్రయోగాలకు శ్రీకారం చుట్టింది. తాజాగా మరిన్ని సెమీ హైస్పీడ్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. రీజినల్ రైళ్లు ఇవి. దూర ప్రాంతాల మధ్య ఇవి రాకపోకలు సాగించవు. మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఎంఎంటీఎస్) తరహాలో రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్టీఎస్) కారిడార్‌లలో మాత్రమే ఈ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఇవి రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండవు. వీటిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తొలి సెమీ హైస్పీడ్ ఆర్ఆర్టీఎస్ రైలు ఇదివరకే ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ రీజియన్ పరిధిలో అందుబాటులోకి వచ్చింది. 82 కిలోమీటర్ల కారిడార్ ఇది. మొదట్లో ఈ రైలుకు ర్యాపిడ్ ఎక్స్ అని పేరు పెట్టారు. ఎన్సీఆర్టీసీ ఈ రైలు సర్వీసులను పర్యవేక్షిస్తుంది. దేశంలో ఆర్ఆర్టీఎస్ వ్యవస్థ కింద ప్రవేశపెట్టబోయే మొట్టమొదటి సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ ఇదే. ర్యాపిడ్ ఎక్స్ అనే బ్రాండ్ నేమ్ మీదే వివిధ రీజియన్ల మధ్య దశలవారీగా ఈ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ర్యాపిడ్ ఎక్స్ లోగోగా గ్రీన్ లీఫ్‌ను ఎంపిక చేశారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా గ్రీన్ లీఫ్‌ను లోగోగా ఎంచుకున్నారు అధికారులు. డీకార్బనైజేషన్, గ్రీన్ ఎనర్జీకి ఇది రెప్రజెంట్ చేస్తుంది. ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలో వాహన కాలుష్యం ఏ స్థాయిలో ఉంటోందో తెలిసిన విషయమే. ఆ తరువాత దీని పేరును కేంద్రం నమో భారత్‌గా మార్చింది. రెండో విడతలో ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలోని సాహిబాబాద్- న్యూ అశోక్ నగర్ ఆర్ఆర్టీఎస్ స్టేషన్ల ప్రవేశపెట్టబోతోంది. దీనికోసం శనివారం నాడే ట్రయల్ రన్ సైతం ఆరంభం అయ్యాయి. ఈ రెండు స్టేషన్ల మధ్య దూరం 12 కిలోమీటర్లు. ఈ లైన్‌లో నమో భారత్ రైలును అందుబాటులోకి తీసుకుని రావడం వల్ల న్యూ అశోక్ నగర్ నుంచి మీరట్ సౌత్ ఆర్ఆర్టీఎస్ స్టేషన్ మధ్య 40 నిమిషాల ప్రయాణ సమయం తగ్గుతుంది. అవుటర్ ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, మీరట్ వంటి ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే వారికి ఈ రైలు అనువుగా ఉంటుందని ఎన్సీఆర్టీసీ పేర్కొంది.

## మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో అమిత్ షా సమీక్ష..!



**న్యూఢిల్లీ,:** నేడు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమీక్ష నిర్వహించనున్నారు. అమిత్ షా అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరుకానున్నారు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోంమంత్రులు, సీఎస్‌లు, డీజీపీలు. 2026 నాటికి మావోయిస్టుల సమస్య రూపుమాపడమే లక్ష్యంగా సమీక్ష జరగనుంది. ఈ హోంశాఖ సమీక్షకు తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ హాజరుకానున్నారు. త్వరలో మావోయిస్టు సమస్య నుంచి విముక్తి అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చత్తీస్‌గఢ్ అభయారణ్యంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమీక్ష సమావేశంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్,కేరళ, చత్తీస్‌గఢ్ మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

# ఎవరికోసం ఈ అవతారం?





భారతీయ జనతా పార్టీ వారు ఉత్తర భారతదేశాన్ని తమ కంచుకోటగా భావించుకుంటారు. ఆ కోట బీటలు వారుతున్న ఆనవాళ్లు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో రాజకీయంగా నష్టం జరిగితే దానిని పూడ్చుకోవడానికి కొత్త ప్రాంతాలకు విస్తరించాలి. ఇది కాషాయ దళానికి తక్షణ కర్తవ్యం. ఉత్తరాదిన బలపడటం కోసం మూడు దశాబ్దాల కిందనే మతాన్ని రాజకీయాల్లోకి లాగిన ఘనత ఆ పార్టీదే! అదే వ్యూహంతో దక్షిణాది విస్తరణకు కమల దళం అడుగులు వేస్తున్నది. కర్ణాటక, తెలంగాణాల్లో దాని ఎత్తుగడలు ఒకమేరకు ఫలించాయి. సుదీర్ఘ పోరాటం తర్వాత కేరళలో ఆ పార్టీ వోటు బ్యాంకు చెప్పుకోదగినంత పెరిగింది. ఆంధ్ర, తమిళనాడు మాత్రమే ఇంకా కొరకరాని కొయ్యలుగా మిగిలాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు కమల దళాలను కూరలో కరివేపాకులా చంద్రబాబు వాడేసుకుంటున్నారని బీజేపీలో చాలామంది బాధపడుతుంటారు. చంద్రబాబుకు ఆయన మామగారైన ఎన్టీరామారావు 'జామాతా దశమగ్రహం' అనే పేరును ఖాయం చేశారు. ఈ దశమ గ్రహానికి ఉపగ్రహం మాదిరిగా పరిభ్రమిస్తున్న కారణంగా స్వయం ప్రకాశితం కాలేక పోతున్నామని 'ఒరిజినల్ పరివార్' (ఓపీ బ్యాచ్) చింతాక్రాంత మవుతున్నది. వ్యక్తిగత పొరపొచ్చాల వల్ల మధ్యలో రెండు పార్టీలు దూరమైన ఓ రెండేళ్లు తప్పితే రాష్ట్ర బీజేపీలో ఎప్పుడూ 'యెల్లో పరివార్' (వైపీ బ్యాచ్)దే పైచేయి. ఇటీవల చంద్రబాబు సాక్షాత్తూ శ్రీ వేంకటేశ్వరుని ప్రసా దాన్నే రాజకీయాల్లోకి లాగడం, ఫలితంగా ఆయనపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేయడం తెలిసిన సంగతులే. తెలుగు దేశం పార్టీ నాయకులెవరూ సుప్రీం వ్యాఖ్యలపై స్పందించలేదుకానీ బీజేపీ అధ్యక్షురాలి హోదాలో ఉన్న వైపీ బ్యాచ్ నాయకురాలు మాత్రం తీవ్ర ఆవేదనకు గురయ్యారు. న్యాయ మూర్తుల కామెంట్లనే ఆమె తప్పుపట్టారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు అవాంఛనీయ వ్యాఖ్యలు చేసిన సంద ర్భాన్నీ, సన్నివేశాన్నీ కూడా గమనించాలి. కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా ఒక్క హామీని పట్టాలెక్కించకపోవడం... వరద నివారణ చర్యల్లో వైఫల్యం... వరద బాధితుల సహాయ చర్యల్లో చేతులెత్తేసిన సందర్భం. మూడు కూటమి పార్టీలు ముచ్చటగా జరుపుకున్న శతదినోత్సవ వేడుక ఆ సన్నివేశం. కనుక తిరుమలేశుడి లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాల్లోకి లాగాలనుకోవడం కూటమి ఉమ్మడి వ్యూహంగానే భావించవలసి ఉంటుంది. ఆ వ్యూహం గొంతు కలో పచ్చి వెలక్కాయ పడ్డట్టుగా న్యాయమూర్తుల వ్యాఖ్యలు ఉండటంతో వైపీ బ్యాచ్ బీజేపీకి బీపీ పెరిగిపోయింది. చంద్రబాబుపైనే పూర్తిగా ఆధారపడటం, ఆయన పల్లకీని నిరంతరం మోయడం పట్ల బీజేపీలో భిన్నాభిప్రాయాలు న్నాయి. రాష్ట్ర బీజేపీలో చంద్రబాబు స్వయంగా ప్రవేశపెట్టిన వైపీ బ్యాచ్ (యెల్లో పరివార్)కు యథాతథ స్థితి పట్ల అభ్యంత రాలేమీ లేవు. ఒరిజినల్ పరివార్ (ఓపీ బ్యాచ్) మాత్రం పార్టీ సొంతంగా ఇంకొంత బలం పుంజుకుంటేనే చంద్రబాబు దగ్గర కూడా గౌరవం లభిస్తుందనీ, లేకుంటే ఉపగ్రహం మాదిరిగానే మిగిలిపోతామనీ హైకమాండ్ దగ్గర వాదిస్తున్నది. తెలుగుదేశం పార్టీతో పొత్తును కొనసాగించినా సొంత బలం పెంచుకొని ఎక్కువ స్థానాలను దక్కించుకోవలసిన అవసరం జాతీయ నాయకత్వానికి కూడా ఉన్నది. సొంత బలం పెంచుకోవడానికి వారి దగ్గరున్న ప్రణాళిక పాత మంత్రమే! మత విశ్వాసాలను ఆలంబన చేసుకోవాలి. వైపీ బ్యాచ్ నాయకత్వం కింద ఉన్న రాష్ట్ర బీజేపీతో ఈ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని హైకమాండ్ అభిప్రాయపడి ఉండవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు కలిగిన వాడు, దాదాపు 13 శాతం జనాభా ఉన్న సామాజికవర్గానికి చెందిన వ్యక్తి, సినిమాల్లో మాదిరిగా వేషాల్నీ, సంభాషణల్నీ అవలీలగా మార్చగలిగినవాడు వారి దృష్టిలో పడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చాలాకాలంగా బీజేపీ అధిష్ఠానానికి విధేయుడిగా ఉంటున్నారు. ఇంక కావలసిందేముంది? వీరవైష్ణవావతారం సిద్ధమైంది. శ్రీమహావిష్ణువు అవతారాలన్నీ ధర్మ సంస్థాపనార్థం సంభవించి కర్తవ్యం పూర్తికాగానే ఆయనలోనే ఐక్యమైపోయాయని చదువుకున్నాము. కానీ కమలం పార్టీ సృజించిన ఈ కొత్త వీరవైష్ణవమూర్తి వచ్చే ఎన్నికల కర్తవ్యానికి ముందుగానే అదే పార్టీలో విలీనమయ్యే అవకాశాలున్నాయని విశ్వసనీయ సమాచారం. సినీనటుడు కావడం వల్ల పొరుగు రాష్ట్రమైన తమిళనాడులోనూ ఆయన సేవలు వాడుకోవాలని బీజేపీ పెద్దల ఆలో చన. తమిళనాడులో అన్నామలై పాదయాత్ర చేసి పార్టీకి కొంత ఊపు తెచ్చినా ఆశించిన స్థాయిలో ఫలితం కలుగలేదు. బీజేపీ సొంతంగా ఏపీలో బలపడటం సహజంగానే చంద్రబాబుకు ఇష్టం ఉండకపోవచ్చు. కానీ ఆయనకున్నూ మరో దారి లేదు. వంద రోజుల్లోనే ప్రభుత్వ ప్రతిష్ఠ కనీవినీ ఎరుగని రీతిలో దిగ జారింది. ఈ మాట ప్రతిపక్షం వాళ్లు చెప్పడం కాదు. తెలుగు దేశం పార్టీకి వీరవిధేయులుగా ఉన్నవారు, సోషల్ మీడియా వేదికగా ఆ పార్టీ కోసం ఎన్నికల యుద్ధం చేసినవారు కూడా తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారు చేస్తున్న ట్వీట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారుతున్నాయి. ఇకముందు తెలుగుదేశం పార్టీ పరిస్థితి నానాటికీ దిగ జారుడే తప్ప మెరుగయ్యే అవకాశం లేదు. ఉద్యోగుల బదిలీల్లో, ఇసుక దోపిడీలో, లిక్కర్ దుకాణాల పేరుతో పిండుకుంటున్న లంచాల ఫలితంగా ఇప్పటికే పార్టీ జెండా అవినీతి కంపు కొడు తున్నది. ఒక్క వాగ్దానం అమలు కాలేదు. ఈ రకమైన ట్రాక్ రికార్డుతో వారు జనం ముందుకు వెళ్లగలిగే పరిస్థితి రానున్న రోజుల్లో సాధ్యం కాకపోవచ్చు. అటువంటప్పుడు మత విశ్వా సాలు రెచ్చగొట్టే పార్టీ వెంట నడవడం గుడ్డిలో మెల్ల కదా! పవన్ కల్యాణ్ ధరించిన కొత్త అవతారాన్ని చంద్రబాబే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాడనుకోవాలి. కాకపోతే తిరుమల లడ్డూ ప్రసాదం ప్రతిష్ఠను పణంగా పెట్టి ఆయన ఆ టెంకా యను కొట్టారు. కూటమి సమావేశంలో చంద్రబాబు కల్తీ వ్యాఖ్యలు చేసిన మూడోరోజే పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష - కాషాయ వస్త్రధారణ ప్రారంభమైంది. స్క్రిప్టు చేతిలో సిద్ధంగా ఉంటే సినిమా చకచకా తీసేయవచ్చని ప్రసిద్ధ దర్శకులు చెప్పే మాట ఇక్కడ కూడా రుజువైంది. ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకుని ఆయన విరమించారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ 'సనాతన ధర్మం' అనే మాటను హిందూ మతానికి పర్యాయపదంగానే ఆయన వాడారు. 'నేను ముమ్మాటికీ సనాతన హిందువునే. నా ప్రాణాన్ని అడ్డుపెట్టయినా సనాతన ధర్మాన్ని కాపాడుకుంటాను. దానికోసం నా రాజకీయ హోదాను, పదవిని, అధికారాన్నే కాదు... నా ప్రాణాల్ని కోల్పోవడానికి సిద్ధమ'ని గంభీరంగా ప్రకటించారు. గతంలో సనాతన ధర్మాన్ని విమర్శించిన ఉదయనిధి స్టాలిన్‌పై పేరు చెప్పకుండా నిప్పులు చెరిగారు. పవన్ కల్యాణ్ తన ప్రాణాలు బలిపెట్టడానికి కూడా సిద్ధపడిన 'సనాతన ధర్మం' అంటే ఏమిటన్న ప్రశ్న సాధారణ ప్రజల మెదళ్లను ఇప్పుడు తొలుస్తున్నది. ఆయన ఉపన్యాసమంతా గమనిస్తే హిందూ మతావలంబనే సనాతన ధర్మాన్ని పాటించడం అని భావిస్తున్నట్టుగా ఉన్నది. భారతీయ తాత్విక ధారలో ఎక్కడ కూడా ఇటువంటి ప్రస్తావన లేదని పలువురు పండితుల అభిప్రాయం. అపౌరుషేయాలుగా, సకల శాస్త్రాలకు మాతృశాస్త్రంగా భారతీయులు పరిగణించే వేదాల్లో సనాతన ధర్మం అనే మాటను ఎక్కడా వాడలేదని చెబుతారు. బౌద్ధ సాహిత్యంలో ఏది సత్యమో అది సనాతనం... అంటే శాశ్వతమైనదనే ప్రస్తావన ఉన్నదట! అంటే ఉషస్సు సత్యం. సూర్యుడు సత్యం. చంద్రుడు సత్యం, గ్రహగతులు సత్యం కనుక అవి సనాతనం, అంటే శాశ్వతమని అర్థం. అట్లాగే సత్య వాక్కు కూడా! వర్ణాశ్రమ ధర్మం పేరుతో మానవ అసమానతలకు పెద్దపీట వేసి, స్త్రీ స్వాతంత్ర్యాన్ని నిరాకరించిన మనుస్మృతిలో కూడా సత్యవాక్యాలనే సనాతన ధర్మమనే ప్రస్తావన ఉన్నది. మహాభారత యుద్ధానంతరం అంపశయ్య మీదున్న భీష్మాచార్యుని దగ్గర రాజధర్మాన్ని తెలుసు కోగోరిన పాండవులు ఆయన చెంతకు వచ్చారట! పరిపాలకులు ప్రజా సంక్షేమాన్ని కనిపెట్టి ఉండటం సనాతనమని భీష్ముడు వారికి ఉపదేశించాడట! వ్యాస భారతంలో ఈ ప్రస్తావన ఉన్న దని ఇటీవల 'ఫ్రంట్‌లైన్' ప్రచురించిన ఓ వ్యాసంలో రచయిత ఉటంకించారు. సత్యం సనాతనం, అంటే శాశ్వతం. ధర్మం యుగాన్ని బట్టి, కాలాన్ని బట్టి సామాజిక కట్టుబాటు కోసం ఏర్పడిన నియమావళి. ఈ ప్రజాస్వామిక యుగంలో ధర్మం అనేది రాజ్యాంగబద్ధమైంది. మన రాజ్యాంగం మత ప్రసక్తి లేని లౌకికత్వానికి కట్టుబడింది. అట్లాగే ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా ప్రకటించింది. పౌరుల హక్కులకు పట్టం కట్టింది. ఇప్పుడు ఈ సనాతన ధర్మం రాజ్యాంగ ధర్మానికి భిన్నమైనదా? ఎందు కంటే, సనాతన ధర్మంపై న్యాయస్థానాలు చిన్నచూపు చూస్తున్నాయని కూడా తిరుపతి సభలో పవన్ కల్యాణ్ అభియోగాన్ని మోపారు. పైగా అన్యమతాలకు కొమ్ము కాస్తున్నాయని కూడా న్యాయస్థానాలపై ఆయన విమర్శలు చేశారు. భారత రాజ్యాంగాన్ని నిర్వచించడం, దాని ఆదర్శాలను నిలబెట్టడం రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన న్యాయస్థానాల విధి. అటువంటి న్యాయస్థానాలకు స్వమతం ఏమిటి? అన్యమతం ఏమిటి? ఇదేమి అభియోగం? రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సనా తన ధర్మాన్ని క్రోడీకరిద్దామా! ఇప్పుడు బీఫ్ తిన్నారనే అభియోగాలతో వీరహిందువులంతా కొందరిని వెంటాడి వేటాడి వధిస్తున్నారు. ఇది సనాతనమా? వేదకాలంలోని ముని వాటికల్లో పశుమాంస భక్షణ ఆమోదయోగ్యమే కదా! రుగ్వేద కాలంలో వసుక్ర రుషి దేవేంద్రుడిని ఇలా ప్రార్థించాడట! "ఓ ఇంద్రుడా! నీ కొరకు రుత్విజులు వేగంగా మత్తెక్కించే సోమాన్ని సిద్ధం చేస్తున్నారు. నీవు సోమాన్ని తాగు తున్నావు. వారు నీ కొరకు వృషభాన్ని వండుతున్నారు. నీవు ఆహారాన్ని తింటున్నావు" - ఈ రుగ్వేద శ్లోకాన్ని మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్ తన 'రుగ్వేద ఆర్యులు' పుస్తకంలో ఉటంకించారు. కనుక ఆచార వ్యవహారాలు, ఆహారపు అల వాట్లు వగైరా ధర్మాధర్మ విచికిత్సలన్నీ కాలానుగుణంగా మారుతూ వస్తున్నాయి. ఈ కాలానికి రాజ్యాంగమే భారతీయ ధర్మశాస్త్రం. సత్యం ఒక్కటే శాశ్వతం. ప్రజా సంక్షేమం కూడా సనాతనమని మహాభారతం చెబుతున్నది. మన రాజ్యాంగం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. హిందూ ధర్మ రక్షణే సనా తన ధర్మ రక్షణగా భావిస్తే అందుకోసం చాలామంది స్వాము లున్నారు. శంకర పీఠాలతో సహా బోలెడన్ని పీఠాలున్నాయి. అదనంగా రాజకీయ పీఠాధిపతులెందుకు? ప్రజల్లో తమ హక్కుల పట్ల చైతన్యం పెరిగిన ప్రతిసారీ, సమాన అవకాశాల కోసం ముందుకొస్తున్న ప్రతి సందర్భంలో పెత్తందారీ ప్రవక్తలు వారి స్వార్థచింతనకు మత విశ్వాసాల ముసుగు తొడిగి ముందుకు తోస్తున్నారు. ప్రజా చైతన్యాన్ని పక్కదారి పట్టిస్తు న్నారు. ప్రజలారా... తస్మాత్ జాగ్రత్త!!

# కట్టా రాజేష్ బాబు మీద చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరిన షేక్. కాలేషా



పొదిలి **(అక్టోబర్ 10 జనం రిపోర్టర్) :** ఈరోజు అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారినీ కలిసి ప్రకాశం జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో నకిలీ సదరం సర్టిఫికెట్ లు పొంది ఉద్యోగాలు మరియు పదోన్నతులు పొంది అర్హులైన దివ్యాంగులకు అన్యాయం చేస్తున్న వారిపై జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు..

### వివరాలలోకి వెళితే...

ప్రకాశం జిల్లాలో అన్ని అర్హతలు ఉన్నా అర్హులైన దివ్యాంగులకు రావలసిన ఉద్యోగ అవకాశాలను కొంతమంది నకిలీ సదరం సర్టిఫికెట్ లు పొందిన కేటుగాళ్లు అర్హులైన దివ్యాంగులకు రావలసిన అవకాశాలను రాకుండా చేస్తున్నారు. ప్రధానంగా ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ సంఘటనలు కోకొల్లలు. గత ప్రభుత్వ హయాంలో వీటికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ విషయాలు ఎప్పటికప్పుడు ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం వారికి ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు మెడికల్ సర్వీసెస్ రీజనల్ డైరెక్టర్ వారికి తెలియజేస్తున్న పలు పనులతో బిజీగా ఉన్నాం చూస్తాం... చర్యలు తీసుకుంటాం... అని విచారణల పేరుతో జాప్యం కారణంగా అనర్హులు అందలమెక్కుతున్నారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో వైకల్య కోటాలో భర్తీ చేయాల్సిన పోస్టులను జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ వారికి తెలియపరచకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులే వాటిని భర్తీ చేయడం అర్హత లేకపోయినా నకిలీ సదరం సర్టిఫికెట్లు దొడ్డి దారిన తెచ్చుకొని మరి అర్హత ఉన్నట్టుగా అధికారులను తప్పుదోవ పట్టించి ఉద్యోగాలు పొందటం నిత్యం జరుగుతూనే ఉంది. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి అనర్హులను అందలం ఎక్కిస్తున్నారు. అర్హత లేకపోయినా డబ్బులు ఇచ్చి మరీ నకిలీ సదరం సర్టిఫికెట్లను తెచ్చుకొని ఉద్యోగాలు మరియు ప్రమోషన్లు పొందటం ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నిత్యం జరుగుతునే ఉందనేది జగమెరిగిన సత్యం. ఇటీవల కాలంలో నా దృష్టికి వస్తున్న వాటిని ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల వారి దృష్టికి తీసుకురావడం జరుగుతునే ఉంది. ఉదాహరణకు ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రధాన కార్యాలయంలో అకౌంటెంట్ గా పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తున్న కట్ట. రాజేష్ బాబు అంధత్వం ఉన్నదని 75% వైకల్యంతో కూడుకున్న సదరం సర్టిఫికెట్ 2019వ సంవత్సరం ఆగస్టు 16 న ఐ.డి. నెంబర్.08111240010202335. తో పొందటం జరిగింది. అయితే ఇతనికి అసలు అంధత్వంమె లేదు. కానీ కట్టా రాజేష్ బాబు మాత్రం 75% తో సదరం సర్టిఫికెట్ పొంది ఉన్నాడని తెలిసి మరొకసారి వైకల్య ధ్రువీకరణ పరీక్షల కోసం ఐ రీజనల్ మెడికల్ బోర్డు విశాఖపట్నం వారి చేత వైద్య పరీక్షలు జరిపి అర్హులైన దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాము. కట్టా. రాజేష్ బాబు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో అర్హత లేకపోయినా నకిలీ సదరం సర్టిఫికెట్ తో పదోన్నతి పొందాడనేది దివ్యాంగ సంఘాలు చేస్తున్న ఆరోపణ. అయితే దాని మీద చర్యలు తీసుకోవాల్సిన జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా కలెక్టర్, ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ వారు కూడా కాసులకు కక్కుర్తి పడ్డారేమో అని జిల్లాలోని కొంతమంది దివ్యాంగులు అనుకుంటున్నారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం ద్వారా అర్హత లేకపోయినా నకిలీ సదరం సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొంది పదోన్నతులు కూడా పొందటం గమనార్హం. కఠిన చర్యలు తీసుకోవాల్సిన జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు మరియు ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు మాత్రం గాఢ నిద్రలో ఉన్నారని ప్రకాశం జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు వాపోతున్నారు. కట్టా రాజేష్ బాబు అంధత్వం లేకపోయినా సదరం సర్టిఫికెట్ తెచ్చుకొని 2019 వ సంవత్సరంలో దొడ్డి దారిన పదోన్నతి పొంది దర్జాగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే బైక్ మరియు కారును యదేచ్ఛగా ట్రాఫిక్ లో నడుపుకుంటూ తిరుగుతుంటే చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత రవాణా శాఖ కార్యాలయ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. దీని మీద ఫిర్యాదు చేసి విచారణకు పిలిపించి నిజమే నాకు కనిపించదు కానీ కారు బైకు నడిపానని స్వహస్తాలతో రాసిచ్చిన ప్రకాశం జిల్లా రవాణా శాఖ అధికారులు కాసులు దండుకొని ఎటువంటి చర్యలు తీసుకోకుండా కట్టా రాజేష్ బాబు అనే బోగస్ సదరం సర్టిఫికెట్ దారుడిని వదిలేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారేమో నకిలీ సదరం సర్టిఫికెట్ల మీద చర్యలు తీసుకోమని పదే పదే పలు సందర్భాలలో అధికారులకు చెబుతున్న అధికారులే నకిలీ సదరం సర్టిఫికెట్ లను బహిరంగంగా ప్రోత్సహిస్తున్నారు అనేదానికి పై విషయాలే నిదర్శనం. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ కట్టా రాజేష్ బాబు అనే ఘనుడు ఐ రీజినల్ మెడికల్ బోర్డు విశాఖపట్నం వారు వైద్య పరీక్షలకు రమ్మని తేదీని చెబితే గౌరవ హైకోర్టుకు వెళ్లి మరీ స్టే తెచ్చుకున్నాడు అంటే అతనిది దొంగ సదరం సర్టిఫికెట్ అని తెలిసిపోయింది అయినా గుంటూరు మెడికల్ సర్వీసెస్ రీజనల్ డైరెక్టర్ గారు మాత్రం ఇతను ఇచ్చిన కాసులకు కక్కుర్తి పడి ఏ రోజుకు కూడా గౌరవ కోర్టుకు కౌంటర్ దాఖలు చేయలేదంటే అధికారులు దివ్యాంగుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. మరి ముఖ్యంగా నకిలీ సదరం సర్టిఫికెట్లను పొంది ఉన్న వారిని(వివిధ కేటగిరీల కింద) విశాఖపట్నం రీజినల్ మెడికల్ బోర్డు వారి చేత మరొకసారి వైకల్య ధ్రువీకరణ పరీక్షలు జరపటానికి చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇవ్వవలసిందిగా మరీ మరీ కోరుకుంటున్నాము. దయచేసి దీని మీద ప్రకాశం జిల్లా కలెక్టర్ గారికి చర్యలు తీసుకోమని పంపించకండి. రాష్ట్ర ఉన్నతాధికారులు పంపిన ఏ ఒక్క వినతి పత్రం మీద కూడా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనుక తమరైన ప్రత్యేకంగా పై విషయాల మీద విచారించి దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని వారి హక్కులను కాపాడవలసిందిగా కోరుకుంటు జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం -2016 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను. పై వాటికి సంబంధించిన అన్ని పత్రములను దీనితోపాటు జతపరిచామని మంత్రి గారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధూపాటి. రమణయ్య, బత్తుల. సాయికుమార్, భాష తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు..? అసలు తప్పు ఎక్కడ జరిగింది..?

కాశ్మీర్ లోయలో ఉగ్రవాదాన్ని అంతం చేసి, ఆ ప్రాంతంలో అభివృద్ధి చేపట్టాలని బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసింది. గతంలో ప్రతీ శుక్రవారం రాళ్లు రువ్వే సంస్కృతికి చరమగీతం పలికింది. అయినా కూడా తాజాగా జరిగిన ఎన్నికల్లో కాశ్మీర్ లోయ ప్రాంతంలోని ఓటర్లు బీజేపీకి వేటేసేందుకు పెద్దగా ఇష్టం చూపలేదు. ఈ విషయం ఎగ్జిట్ పోల్స్ ఫలితాలనుబట్టి చూస్తే తెలుస్తోంది. బీజేపీ ఇచ్చిన 'నయా కాశ్మీర్' నినాదం పెద్దగా పనిచేయలేదని తెలుస్తోంది. సీఓటర్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. చూస్తే జమ్మూ కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని అంచనా. నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)-కాంగ్రెస్ కూటమి 95 స్థానాలు ఉన్న అసెంబ్లీలో 40-48 స్థానాలు గెలుచుకుంటుందని అంచానా వేసింది. ఇక్కడ జమ్మూ ప్రాంతంలో మాత్రం బీజేపీ ఘనంగా బలపడుతుందని సర్వేలు అంచనా వేస్తున్నాయి. జమ్మూలో ఉన్న 43 సీట్లలో బీజేపీ 27-31 స్థానాలు గెలుచుకుంటుందని చెబుతున్నాయి. ఇక కాశ్మీర్ లోయలోని 47 స్థానాల్లో మాత్రం బీజేపీ ఖతా తెరిచే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఫరూఖ్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్సీ-కాంగ్రెస్ కూటమికి మాత్రం గుడ్ న్యూస్‌గా చెప్పొచ్చు. ఇక్కడ కాంగ్రెస్ పెద్దగా బలపడకపోయినప్పటికీ, ఎన్సీ సొంత బలంపైనే ఆధారపడింది.


### అసలు ఎక్కడ తప్పు జరిగింది..?


లోక్‌సభ ఎన్నికల్లో లోయలోని మూడు పార్లమెంట్ సెగ్మెంట్లకు బీజేపీ పోటీ కూడా చేయలేదు. ఇక్కడే బీజేపీకి సీన్ అర్థమైంది. నిజానికి ఆర్టికల్ 370 రద్దు కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి ఆటంకం అని ఒప్పించడంలో బీజేపీ విఫలమైంది. తమకు ఉన్న హక్కును బీజేపీ తీసేసిందనే భావన లోయలోని ముస్లింలలో పేరుకుపోయింది. దీనికి తోడు ఆర్టికల్ 370 రద్దు సమయంలో చాలా రోజుల పాటు ఈ ప్రాంతంలో ఆంక్షలు విధించడం కూడా ప్రజల్లో కోపాన్ని నింపింది. దీనికి తోడు ఫరూఖ్ అబ్దుల్లా ఎన్సీ, మెహబూబా ముఫ్తీ పీడీపీ పార్టీలు ఆర్టికల్ 370 రద్దుని తమకు జరిగిన అన్యాయంగా చిత్రీకరించాయి. దీనిని బీజేపీ బలంగా కౌంటర్ చే య లే క పో యిం ది.



తీవ్రవాదం, వేర్పాటువాదం, రాళ్లదాడులు తగ్గినప్పటికీ, ఇక్కడ ప్రజలు తమ మాట్లాడే హక్కును కోల్పోయామనే భావనని కలిగి ఉన్నారు. దీంతోనే లోయపై బీజేపీ పట్టు కోల్పోయింది. కాశ్మీర్ లోయలో పెద్ద ఎత్తున పెట్టుబడులు అక్కడి స్థానిక విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని బీజేపీ హామీ ఇచ్చింది. దీంట్లో పెద్దగా పురోగతి లేకుండా పోయింది. ఏదైమైనా జమ్మూ కాశ్మీర్‌లో బీజేపీ బలమైన శక్తిగా ఎదిగినప్పటికీ, లోయలోని ఓటర్లను మాత్రం ఆకట్టుకోలేకపోయిందనే భావన ఎగ్జిట్ పోల్స్‌లో వ్యక్తమైంది.

# సనాతన ధర్మమే ఊతం.. దక్షిణాదిన కమలం వ్యూహం!





తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను మాటుమాయం చేసే ఆత్రుతలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడి ఫలితంగా తన పార్టీని బలహీనపరుచుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు సహకరించారు. ఇప్పుడిక బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది తెలంగాణలో. పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి కూడా వచ్చింది. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. అవసరాన్ని బట్టి ఆయన బిజెపితో కలుస్తుంటారు, విడిపోతుంటారు. ప్రస్తుతం ఆయన ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉండడం కూడా అంతవరకే. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన నాడు చేగువేరా భక్తుడు, తనది కమ్యూనిస్టు భావజాలం అని చెప్పుకున్నవాడు. ఒక దశలో బిజెపిని, ఆ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించినవాడు. తర్వాత కాలంలో భారతీయ జనతా పార్టీకి ఆయన అత్యంత సన్నిహితుడై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రియ శిష్యుడు అయిన విషయం తెలిసిందే. లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే ప్రాయశ్చిత్త దీక్ష పేరుతో పవన్ కళ్యాణ్ కాషాయాలు ధరించి సనాతన ధర్మ రక్షకుడిగా మారిపోయాడు. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారాహి డిక్లరేషన్ ప్రకారం అది అమలు జరిగినట్టయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలను అంగీకరించి అట్లాంటి బోర్డుని ఏర్పాటు చేస్తే తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రాంతం విడిపోయిన నాడే తమిళనాడు టిటిడి తమకు కావాలని డిమాండ్ చేసింది. అప్పటికి ఆ ముప్పు తప్పినా ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనల రూపంలో మరో ముప్పు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బీహార్‌లో తన నూతన పార్టీ జన్‌సురాజ్ ప్రారంభించిన సందర్భంగా ఒక వార పత్రికకు ఇచ్చిన

ఇంటర్వ్యూలో జాతీ య రాజకీయాల మీద అత్యంత ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సరే తన రా ష్ట్రానికి సంబంధించిన నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్‌ల పని అయిపోతుందని చెప్తూనే ఈ ఆసక్తికరమైన వ్యాఖ్యలు ప్రశాంత్ కిషోర్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్థిరంగా ఉంటుందా లేదా అనే విషయం రానున్న కొద్దిరోజుల్లో జరగనున్న ఎనిమిది తొమ్మిది రాష్ట్రాల ఎన్నికల ఫలితా ల మీద ఆధారపడి ఉంటుందని చెప్పారు. హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్ ఢి ల్లీ, బీహార్, బెంగాల్, తమిళనాడు, అసోం రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో భార తీయ జనతా పార్టీ కనుక మంచి ఫలితాలు సాధిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఢోకా ఉండదని చెప్పారు ఆయన. అయితే ఈ రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి మంచి ఫలి తాలు సాధించగలదా అనేది కొంచెం అనుమానమే. ప్రస్తుతం ముగిసిన జ మ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల్లో బిజెపికి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగలను న్నట్టు సర్వేలు చెప్తున్నాయి. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు బిజెపికి అంత ఆశాజనకంగా లేవన్నది అందరికీ తెలిసిన విషయం. ఎన్‌డిఎ కూటమికి నాలుగు వందల సీట్లు, బిజెపి సొంతంగా 300 సీట్లు లభిస్తాయని చెప్పుకున్న కమలనాథలకు 2024లో నిరాశే ఎదురైంది. దేశ ప్రజలు బిజెపిని 240 సీట్లకు పరిమితం చేశారు. వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారం లోకి వచ్చి అందులో 2019లో అత్యద్భుతమైన ఫలితాలు సాధించిన భారతీ య జనతా పార్టీ రానున్న రాష్ట్రాల ఎన్నికల్లో తమ పరిస్థితి ఏమిటో అర్థం చేసు కోకుండా పరిస్థితిని గురించి ఆలోచించకుండా ఉంటుందా. ఒకవేళ ప్రశాంత్ కిషోర్ చెప్పినట్టుగా రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపికి ఎదురు దెబ్బ తగిలినట్టయితే కేంద్ర ప్రభుత్వాన్ని సుస్థిరపరచుకోవడం కోసం వ్యూహాలు తప్పకుండా పన్నుతుంది. నిజానికి ఈ 2024 ఎన్నికల్లోనే అట్లాంటి ఒక వ్యూ హాన్ని బిజెపి రచించింది. ఆ వ్యూహంలో భాగమే దక్షిణాది మీద తీవ్రమైన దృ ష్టి పెట్టడం. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణాదిలో భారతీయ జ నతా పార్టీ నాయకులు మెరుగైన ఫలితాల కోసం ఎటువంటి ప్రయత్నం చేసా రో అందరూ చూశారు. ఫలితాలు కూడా కొద్దిగా మెరుగ్గానే కనిపించాయి. తెలంగాణ వంటి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది లోక్‌సభ స్థానా లను బిజెపి ఒంటరి పోటీలో దక్కించుకున్నది. 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ స్వయంకృతా పరాధం కారణంగా బిజెపి ఈ స్థాయికి ఎదిగింది అనడంలో సందేహం లేదు. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను

మాటుమాయం చేసే ఆత్రుతలో మా జీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడి ఫలితంగా తన పార్టీని బలహీనపరుచుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందు కు సహకరించారు. ఇప్పుడిక బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది తెలంగాణలో. పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి కూడా వచ్చింది. మరో దక్షిణాది రాష్ట్రం కర్ణాటక మిశ్రమ ఫలి తాలను ఇస్తున్నా సుదీర్ఘ కాలంగా వామపక్ష, ప్రజాస్వామ్య ఫ్రంట్ దిగ్విజ యంగా కొనసాగుతున్న కేరళ, ద్రవిడ రాజకీయాలకు పెట్టని కోట అయిన తమిళనాడు ఈ రెండు రాష్ట్రాలూ బిజెపికి కొరకరాని కొయ్యలుగా ఉన్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో అక్కడి సుస్థిర ప్రభు త్వాలను గురించిన ఆలోచనలో బిజెపి నాయకత్వం పడినట్టుగా ఇటీవలి పరిణామాల వల్ల అర్థం అవుతున్నది. కేరళలో మార్క్సిస్ట్ పార్టీలో అక్కడి ము ఖ్యమంత్రి సీనియర్ వామపక్ష నాయకుడు పినరయి విజయన్‌కి నిన్నమొన్నటి దాకా అత్యంత సన్నిహితుడు అయిన పార్టీ శాసన సభ్యుడు పివి అన్వర్ ఆయన మీద చేసిన తిరుగుబాటు వెనక ఎవరున్నా బిజెపి ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నది. తమ ముఖ్యమంత్రి విజయన్ ఆర్ఎస్ఎస్‌తో చేతులు కలిపారని అన్వర్ విమర్శిస్తున్నారు. ముస్లింలను అతిగా దగ్గరికి తీసినందుకే మొన్నటి లోక్‌సభ ఎన్నికలలో వామపక్ష ప్రజాస్వామ్య ఫ్రంట్ పరాజయం పాలైందని అంటూ బిజెపి, ఆర్ఎస్ఎస్ లైన్‌ను మార్క్సిస్ట్ పార్టీ అంగీకరించింద ని అన్వర్ ఆరోపణ. దీనితో పాటు కేరళలో సిపిఎం అంతర్గత రాజకీయాలు కూడా అక్కడి అధికార పక్షంలో ముసలం పుట్టిందా అనే అభిప్రాయం కలిగి స్తున్నట్టు తెలుస్తున్నది. అయితే దక్షిణాదిలో బలం పెంచుకోవాలని అనుకుం టున్న బిజెపి ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోదన్నది తెలియనిది కాదు. తమిళనాడులో అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుమారుడు, ప్రముఖ సినీ నటు డు ఉదయనిధి స్టాలిన్‌ను ఇటీవలే ఉపముఖ్యమంత్రిగా నియమించడంతో ఆస క్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉదయనిధి యువ రాజకీయ వేత్త మాత్రమే కాకుండా ప్రముఖ తమిళ నటుడు. హిందుత్వ రాజకీయాలకు వ్యతి రేకమైన డిఎంకె లైన్‌ను బలంగా ముందుకు తీసుకుపోయే క్రమంలో సనాతన ధర్మం మీద ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. దక్షిణాది ముఖచిత్రం ఇట్లా ఉన్న సమయంలో బిజెపి తన రాజకీయాలను ముందుకు తీసుకుపోవడానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితి బాగా కలిసి వచ్చినట్టుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదానికి సంబంధించిన వివాదం అందరికీ తెలిసిందే. శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిందని, లడ్డూ కోసం వాడే నెయ్యిలో జంతువు కొవ్వు ఉందని సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఒక పసలేని ప్రకటన అత్యంత వివాదాస్పదమై చివరికి సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను కాదని మరింత ఉన్నత స్థాయి దర్యాప్తు కోసం సిబిఐ నేతృత్వంలో ఒక కమిటీని వేయడం గమనార్హం. చంద్రబాబు నాయుడు కేవలం గత ప్రభుత్వా న్ని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అప్రతిష్ఠ పాలు చేసే ఆలోచన తో ఆధారం లేని లడ్డూ కల్తీ వివాదాన్ని ముందుకు తెచ్చి కొరివితో తల గోక్కు న్నట్టున్నారు. ఇక్కడ వెనకటికి అత్యంత రాజభక్తి కలిగిన ఒక కోతి కథ గుర్తొస్తు న్నది. ఆ కోతి రాజభక్తిని మెచ్చిన రాజు దానికో మంచి కత్తి ఇచ్చి తన వ్యక్తిగత అంగరక్షకుడిగా నియమించుకున్నాడట. ఒకరోజు రాజు గాఢ నిద్రలో ఉన్నా డు. కాపలాగా ఉన్న కోతికి రాజు ముక్కు మీద ఒక ఈగ వాలడం కనిపించిం ది. నా రాజుకు నిద్రా భంగం చేస్తావా అని కోతి ఆగ్రహించి ఆ ఈగను చంప డానికి కత్తితో రాజు ముక్కు మీద కొట్టిందట. తర్వాతే ఏమైందో చెప్పాల్సిన అ వసరం లేదు కదా. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లడ్డూ వివాదం లేపగానే ఆయన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష పేరుతో చేసిన పనులు రాజు కోతి కథను గుర్తుచేస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలనే దుగ్ధతో చంద్రబాబు నాయుడు మొదలుపెట్టిన పని ఇప్పుడు టిటిడి ఆంధ్రప్రదేశ్ ప్ర భుత్వం చేతుల్లోంచి పోయే పరిస్థితి ఏర్పడింది. ఆయన డిప్యూటీ పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ బోర్డు ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఇతర మతాల వలెనే హిందూ ధార్మిక సంస్థలన్నీటిని ప్రభుత్వ ఆధీనంలో కాకుండా ఈ సనాతన బోర్డుకు అప్పగించాలని కూడా ఒక వాదన

మొదలైంది. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. అవసరాన్ని బట్టి ఆయన బిజెపితో కలు స్తుంటారు, విడిపోతుంటారు. ప్రస్తుతం ఆయన ఎన్‌డిఎ కూటమిలో భాగస్వా మిగా ఉండడం కూడా అంతవరకే. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన నాడు చేగువేరా భక్తుడు, తనది కమ్యూనిస్టు భావజాలం అని చెప్పుకున్నవాడు. ఒక దశలో బిజెపిని, ఆ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమ ర్శించినవాడు. తర్వాత కాలంలో భారతీయ జనతా పార్టీకి ఆయన అత్యంత సన్నిహితుడై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రియ శిష్యుడు అయిన విషయం తెలిసిందే. లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే ప్రాయశ్చిత్త దీ క్ష పేరుతో పవన్ కళ్యాణ్ కాషాయాలు ధరించి సనాతన ధర్మ రక్షకుడిగా మా రిపోయాడు. 11 రోజులు దీక్ష చేసి ఆపసోపాలు పడుతూ మెట్ల మార్గంలో తి రుమల చేరుకుని దేవుని దర్శించుకున్న తర్వాత తిరుపతి లో ఆయన వారాహి డిక్లరేషన్ పేరిట చేసిన ప్రకటన సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడి న మాటలు చర్చనీయాంశంగా మారినాయి. కొండ నాలికకు మందే స్తే ఉన్న నాలుక ఊడింది అన్నట్టు తిరుమల లడ్డూ ప్రసా దంలో కల్తీ జరిగిందని మాట్లాడబోయి చివరికి టిటిడిని పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందా అని చంద్రబాబు నాయు డు ఇప్పుడు బేంబేలు పడిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారా హి డిక్లరేషన్ ప్రకారం అది అమలు జరిగినట్టయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలను అంగీక రించి అట్లాంటి బోర్డుని ఏర్పాటు చేస్తే టిటిడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రాంతం విడి పోయిన నాడే తమిళనాడు టిటిడి తమకు కావాలని చేసింది. అప్పటి కి ఆ ముప్పు తప్పినా ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనల రూపంలో మరో ముప్పు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నట్టు కనిపిస్తున్నది. చంద్రబాబునాయుడు ఎట్లా భారతీయ జనతా పార్టీని పూర్తిగా నమ్మడో భారతీయ జనతా పార్టీ కూడా ఆ యన్ని ఏనాడూ నమ్మదు. తమ పార్టీని స్వతంత్రంగా బలోపేతం చేసుకోవడా నికి బిజెపి పెద్దలు చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు ఇప్పటి వరకు. ఒక దశలో తాను క్రిస్టియన్ అని, ముస్లింనని, కమ్యూనిస్టునని బహిరంగంగా ప్రక టించుకున్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఆంగ్లంలో ‘అన్ అపాలజిటి కల్లీ ఐయామ్ ఏ సనాతని హిందూ’ అని సిగాలు ఊగిపోవడం వెనక దక్షిణాదిలో తమకు ఒ క నాయకుడిని తయారు చేసుకోవాలన్న బిజెపి వ్యూహం ఉన్నదా అని పరిశీల కులు చర్చించుకుంటున్నారు. పవన్ వారాహి డిక్లరేషన్ పేరిట తిరుపతిలో జరిపిన సభలో మాట్లాడిన మాటలు అటువంటి అభిప్రాయం కలి గించక మానవు. పేరు చెప్పి రాహుల్ గాంధీని, పేరు చెప్పకుండా ఉదయనిధి స్టాలిన్‌ని ఆయన దుయ్యబ ట్టారు. రాహుల్ గాంధీ అయోధ్యలో రామాలయ ఆవిష్కరణ సభను నాచ్‌గా నాతో పోల్చాడని, ఉదయనిధి స్టాలిన్ సనాతన ధ ర్మాన్ని వైరస్ తో పోల్చాడని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మాన్ని గురించి పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటనల మీద తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయ నిధి స్టాలిన్‌ను వ్యాఖ్యానించమని జర్నలిస్టులు కోరగా ‘వెయిట్ అండ్ సీ’ అని వదిలేసారాయన. పవన్ కళ్యాణ్ తిరుపతి సభలో కాసేపు తమిళంలో కూడా మాట్లాడిన వి షయం గమనించాలి. ఇంగ్లీష్‌లో మాట్లాడి రాహుల్ గాంధీకి, త మిళంలో మాట్లాడి ఉదయనిధి స్టాలిన్‌కి తన ఛాలెంజ్ తెలియ జేయాలనుకు న్నారేమో పవన్ కళ్యాణ్. అట్లా పవన్ తిరుపతిలో త్రిభాషా ప్రసంగం చేశారు. పవన్ కళ్యాణ్ మంచి నటుడు, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్ప టివరకు అధికారం చవిచూడని ఒక సామాజిక వర్గానికి ప్రతినిధి. ఆయన మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ లేదా మరో రచయిత రాసి ఇస్తే డైలాగులు అద్భుతంగా చె ప్పగలడు. అట్లా రాసిచ్చింది చదవడం అనేది సినిమాల్లో పని కొస్తుంది గానీ ప్రజలను ఉ ద్దేశించి మాట్లాడేటప్పుడు కుదరదు. తిరుప తి సభలో పవన్ కళ్యాణ్ ఒక యోగి విష సర్పం కథ చెప్పుకొచ్చారు. పరమత సహ నం సరేగాని సనాతన ధర్మాన్ని దూషి స్తుంటే, వ్యతిరేకిస్తూ ఉంటే చూస్తూ ఊ రుకోం అని చెప్పడానికి ఉదాహరణగా ఆయన ఈ కథ చెప్పినట్టున్నారు. కథ ఏమిటంటే యోగి ఒక మఠానికి వెళ్లినప్పుడు అక్కడివాళ్లు ఒక విష సర్పం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని చెప్తారు. యోగి ఆ విష సర్పంతో మాట్లాడి అక్కడి వారిని కాటేయ వద్దని, ఇబ్బంది పెట్టవద్దని చెప్పి వెళ్ళిపోతా డు. కొంత కాలానికి మళ్లీ యోగి అక్కడికి వెళ్లేసరికి సర్పం గాయాలతో పడి ఉంటుంది. నీ మాటలు విని ఎవరినీ గాయపరచనందుకు, కాటువేయనందు కు చిన్నపిల్లల దగ్గర నుంచి ప్రతి వాళ్లు నా మీద రాళ్ళేసి కొడుతున్నారు, కర్రల తో కొడుతున్నారు అని బాధపడుతూ చెప్పింది పాము. అప్పుడు యోగి నిన్ను కాటేయ వద్దన్నాను, కానీ బుసకొట్టి భయపెట్ట వద్దన్నానా అని చెప్పాడట. పవ న్ కళ్యాణ్ ఇక్కడ ఏం చెప్పదలుచుకున్నారు విష సర్పాన్ని సనాతన ధర్మంతో పోల్చుతున్నారా? సమూహాలను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు మనం మాట్లాడే విషయాలపట్ల ప్రజలు ప్రభావితం కావాలని అనుకున్నప్పుడు రాజకీయాల్లో ఉన్న వాళ్ళు కొంచెం ఆలోచిస్తే బాగుంటుంది. ఇక పవన్ కళ్యాణ్ చేసిన వ్యా ఖ్యలు వాటికి ఉదయనిధి స్టాలిన్ స్పందన మీద మరో బిజెపి వీరాభిమాని సనాతన ధర్మ ప్రచారకర్త రిపబ్లిక్ టివి జర్నలిస్టు అర్నాబ్ గోస్వామి ఉదయని ధి స్టాలిన్ స్పందన సనాతన ధర్మాన్ని బెదిరించేదిగా ఉందని విపరీతార్థాలు తీశారు. ‘వెయిట్ అండ్ సి’ అంటే ‘ఆగే ఆగే క్యా హోతా హై దేఖో ’ (ముందు ముందు ఏం జరుగుతుందో చూస్తుండండి) అని అర్థం. అది సనాతన ధర్మాన్ని బెదిరించడమే అని అర్నాబ్ వ్యాఖ్యానం. ప్రజలు ఎన్నుకున్న వాళ్ళు అధికా రం చేపట్టేది ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పనులు చేయడా నికి అని మరిచిపోయి సనాతన ధర్మం ఉద్ధరణకు బయలుదేరడం విడ్డూరం. ఏదిఏమైనా తిరుమల లడ్డూ వివాదం బిజెపికి లడ్డూలా దొరికినట్టుంది. దక్షి ణాదిన బలపడటం కోసం బిజెపి వ్యూహంలో భాగంగా పవన్ కళ్యాణ్ ఇవన్నీ చేస్తున్నట్టయితే సనాతన ధర్మ పరిరక్షణ సంగతి ఏమో కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాగ్రత్త పడాల్సిందే.

# పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చిన ఇజ్రాయిల్

గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి అక్టోబరు 7వ తేదీతో ఏడాది పూర్తవుతుంది. హమాస్ దాడిని ఒక సాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి. 1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్టు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది.

గత చరిత్ర చెబుతున్నదేమిటి?

పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. ‘ఉధృతం నుంచి ఉపశమనం’ అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయనీ, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరగాలని, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురించీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్యక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది.

## అమెరికా వత్తాసు వల్లనే..

ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిసైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్ ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగష్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరికరాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిసైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే.

## వంత పాడుతున్న మోడీ


పాలస్తీనాతో సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లోగా అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది. ఇజ్రాయిల్ పథకం ప్రకారం హత్యలు చేయించడాన్ని ఖండించే బదులు భారత ప్రభుత్వం మౌనంగా వుండిపోయింది. నెతన్యాహూతో జరిపిన ఫోన్ సంభాషణలో ప్రధానమంత్రికి టెర్రరిజాన్ని ఖండించేందుకు సమయం దొరికింది గానీ గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయిల్ మారణ యుద్ధాన్ని ఖండించేందుకు ధైర్యం కూడగట్టుకోలేక పోయారు. భారత సైనిక దళాల ప్రధానాధికారి ఇజ్రాయిల్ పేజర్ బాంబులను గొప్ప దెబ్బగా ప్రశంసించారేగాని అలాంటి దాడులను ఖండించలేదు. అత్యంత లజ్జావిహీనమైన రీతిలో ప్రభుత్వం పేలుడు పదార్థాల, విడిభాగాల రవాణాను అనుమతిస్తున్నది. భారత్‌లో తయారైన డ్రోన్లను పాలస్తీని యన్లపై ప్రయోగించడానికి ఒప్పుకొంటున్నది. ఆక్రమిత ప్రాంతాల హక్కుల కోసం నిలబడే స్థితి నుంచి ఆక్రమణదార్ల వైపున నిలిచేవిధంగా మన విదేశాంగ విధానంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతటి మార్పు తీసుకొచ్చిందో వీటన్నిటినీ బట్టి విదితమవుతుంది.

## పాలస్తీనియన్లకు సంఘీభావం

ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నది. ఇది మరెంత మాత్రం తీవ్రతరమైనా సర్వ వినాశనకరమవుతుంది. వెంటనే కాల్పుల విరమణ చేయాలని కోరుతూ ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా సమీకృతమవుతున్నారు. ఆయు ధాలను తరలించడానికి గానీ, వాటిని చేరవేసే పడవలు రేవులో దిగడానికి గానీ వారు అనుమతించడం లేదు. ఇజ్రాయిలీ యూనివర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవలసిందిగా తమ దేశంలో విద్యాలయాలపై విద్యార్థులు ఒత్తిడి తెస్తున్నారు.



## బీజేపీ తరపున ప్రచారం చేస్తా, కానీ..



న్యూఢిల్లీ: తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్. అయితే, అందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఓ సవాల్ విసిరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తే.. తాను బీజేపీ తరపున ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు. తమ డిమాండ్‌ను నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధమేనా? అని ప్రధాని నరేంద్ర మోడీకి అరవింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఢిల్లీలో ‘జనతా కీ అదాలత్’ పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంతటా విఫలమయ్యాయని ఆరోపించారు. అంతేగాక, హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ ప్రభుత్వాల పతనం ఖాయమన్నారు అరవింద్ కేజ్రీవాల్. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంటే.. ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగేనంటూ ఆరోపించారు. బీజేపీ ప్రజావ్యతిరేకమని మండిపడ్డారు. బస్ మార్షల్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు ఢిల్లీలో హోంగార్డుల వేతనాలను నిలిపివేసిందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. దేశ రాజధానిలో ప్రజాస్వామ్యం లేదన్న కేజ్రీవాల్.. అక్కడ ఎల్జీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. పదేళ్లలో బీజేపీ ఏమీ చేయలేదన్నారు అరవింద్ కేజ్రీవాల్. వచ్చే ఏడాదిలో ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని.. ఇప్పటికైనా ప్రజలకు ఏమైనా చేయాలన్నారు ఢిల్లీ ఎన్నికలు రాబోతున్నాయని.. డిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు చేస్తామని బీజేపీ చెబుతోంది. హర్యానాలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏం చేసిందో చెప్పాలని అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com